కరీంనగర్ వార్త
ఆదివారం 20, నవంబర్ 2022
16 పేజీలు

## పూర్తి స్థాయిలో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి



16లో...



# పువ్వా...పువ్వా.. పూయవే

కరీంనగర్, ప్రభాతవార్త ప్రతినిధి:
టీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేల నెత్తిన బీజేపీ పాలుపోసినట్టయింది. ఉటుందో..ఊడుతుందో తెలియని భయంతో బెంగపెట్టుకున్న టికెట్ల రందిని కమలం పార్టీ తీర్చినట్టయింది. బీజేపీ చేపట్టిన ఆకర్ష్ ఆపరేషన్‌తో ఆ పార్టీకి ఒనగూరే లాభమెలా ఉన్నా టీఆర్ఎస్ నేతలకు మాత్రం అధిష్టానం వద్ద గౌరవం అమాంతం పెరిగిపోయింది. కమలం స్పీడుతో పార్టీ నేతలను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన పరిస్థితి రావడంతో అసంతృప్త నేతలకూ అధిష్టానం నుండి బుజ్జగింపులు ఆరంభమైనట్టు తెలుస్తోంది. ఎర్రజెండాలను తోక పార్టీలంటూ తేలిగ్గా కొట్టిపారేసిన సీఎం కేసీఆర్ ప్రస్తుతం "కలిసే పోదాం ఎన్నియల్లో" అంటూ స్నేహగీతం అందుకోగా తమ అవసరాన్ని టీఆర్ఎస్ గుర్తించేలా చేసిన పువ్వుపార్టీ అన్ని ప్రాంతాల్లో పూయాలంటూ కామ్రేళ్ళు లోలోన ఆకాంక్షిస్తున్నారు.

- కమలం సాక్షిగా టీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఖుషీ ఖుషీ
- అధికార పార్టీలో నేతలకు అధిష్ఠానం అగ్రస్థానం
- సిట్టింగ్‌లకే సీట్లు ఖాయమంటూ కేసీఆర్ హామీ
- బీజేపీ వైపు చూడకుండా అధినేత కాలడ్డు
- అసంతృప్త నేతలకూ టచ్‌లోకి పార్టీ పెద్దలు
- కామ్రేళ్ళకూ కలిసొచ్చిన టీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ కయ్యాలు

2 లో..



- నిండు కుండలా చెరువులు, కుంటలు
- వ్యవసాయ బావుల్లో పై పైకి జలాలు
- పూర్వ వైభవం దిశగా జలనీటి వనరులు
- పెరిగిన భూగర్భ జలాలు

# భూగర్భ జలాలు.. పుష్కలం

**కోనరావుపేట,ప్రభాతవార్త:** ఈ సీజన్‌లో కురిసిన భారీ వర్షాలకు నిండు కుండలా చెరువులు, కుంటలు తయారైయ్యాయి. వీటిలో నీరు పుష్కరలంగా ఉండడంతో వ్యవసాయ బావుల్లోకి భూగర్భ జలాలు పై పైకి వచ్చాయి. దీంతో వ్యవసాయ రంగానికి సాగు నీటి కొరత తీరింది. మెట్టప్రాంతమైనా కోనరావుపేట మండలంలో భూగర్భ జలాలు పెరగడంతో రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది.

9వ పేజీలో...

## కాళేశ్వరం జలాలతో
# కరీంనగర్ సస్యశ్యామలం

- తెలంగాణ రైతు భరోసా ప్రభుత్వం
- కాకతీయ చెరువులకు పునర్జీవం
- ఆత్మహత్యలు లేని తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి గుంగుల కమలాకర్



2వ పేజీలో...

కరీంనగర్, ప్రభాతవార్త:
కాళేశ్వరం జలాలతో కరీంనగర్ జిల్లా సస్యశ్యామలంగా మారందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శనివారం చామన్‌పల్లి రాజ సముద్రం చెరువు వద్ద డి87 కెనాల్ నుండి ఫీడర్ చానల్ 65 లక్షలతో నిర్మించే కాలువ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మిషన్ కాకతీయతో చెరువులన్ని పునరుద్ధరణ జరిగిందని, బీడు భూములన్ని సాగులోని వచ్చాయని వెల్లడించారు. సమైక్యాంధ్రలో రైతులు ఆత్మహత్యలు, నీటి యుద్ధాలు జరిగేవని తెలిపారు. రాష్ట్రం ఏర్పడ్డాక బీడు భూములు సైతం సాగులోకి వచ్చాయని పేర్కొనారు.

# పువ్వా..పువ్వా..పూయవే

**మొదటి పేజి తరువాయి...**

రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణలు టీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలకు కలిసొస్తున్నాయి. నిన్నటి వరకూ అధిష్టానం పెద్దల అపాయిట్మెంట్‌కు కూడా నోచుకోని ఎమ్మెల్యేలకు ఇప్పుడు అధిష్టానమే అందుబాటులోకి వచ్చింది. టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం వెలుగులోకి వచ్చిన నాటి నుండి అప్రమత్తమైన టీఆర్ఎస్ తొలుత ఇంటిని సర్దుకొని ఆ తర్వాత బీజేపీ తో సమరానికి సన్నద్ధమవ్వాలని భావిస్తోంది. అందులో భాగంగా మంగళవారం హైదరాబాద్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యేలలో అభద్రతా భావాన్ని పోగొట్టేలా సిట్టింగ్‌లకే తిరిగి సీట్లు కెటాయిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ కేంద్రాలలోనే ఉండి రానున్న ఎన్నికలకు సన్నద్ధం కావాలని కార్యోన్ముఖులను చేశారు. అయితే జిల్లాలో సగానికి పైగా సిట్టింగ్‌లకు తిరిగి ఛాన్స్ ఉండదని అందరూ భావిస్తున్నా తరుణంలో టీఆర్ఎస్ అధిష్టానం తీసుకున్న ఈ నిర్ణయం భయపడుతున్న వారికి అభయమిచ్చినట్టయింది. జిల్లాలో కొందరు ఎమ్మెల్యేలపై సీఎం కేసీఆర్ అసంతృప్తిగా ఉన్నట్టు గతంలో వార్తలు వచ్చిన విషయం విధితమే...ఈ నేపథ్యంలో తమ టిక్కెట్లపై బెంగపెట్టుకొని పక్క చూపులు చూస్తున్న కొందరు ఎమ్మెల్యేలకు ఇది తీపి కబురుగా మారింది. అయితే కేసీఆర్‌కు ఉన్నట్టుండి సిట్టింగ్‌లపై ప్రేమ కలగడం వెనక చాపకింద నీరులా దూసుకొస్తున్న బీజేపీ పార్టీనే ప్రధాన కారణంగా చెప్పవచ్చు. టిక్కెట్లు దక్కవని భావనతో కొందరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు బీజేపీ వైపు చూసే అవకాశం ఉండటంతో ముందుగానే పసిగట్టిన అధిష్టానం స్పష్టమైన హామీ ఇవ్వడం ద్వారా వారిని కట్టడి చేయగలిగిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తు_న్నారు. మరోవైపు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు సూచించిన పనులకు నేడోరేపో గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా వారి నుండి జాబితా కూడా తీసుకున్నట్టు తెలుస్తోంది. దీంతో అభివృద్ధి పనులకుగాను నియోజకవర్గాల్లో నిధుల వరద పారనుండటం కూడా ఎమ్మెల్యేలకు కలిసొచ్చే అంశంగా చెప్పవచ్చు. సిట్టింగ్ ఎమ్మెల్యేల కొందరిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో తమకు అవకాశం దక్కుతుందని ఎదురు చూసిన కొందరు ఆశావాహులకు మాత్రం కేసీఆర్ ప్రకటన చేదు గుళికే అయింది. మొత్తంగా చేజారిపోతుందనుకున్న సీటు తిరగి దక్కించుకున్నామనే ఆనందం కొందరు ఎమ్మెల్యేలలో ఉండగా ఇందుకు కారణమైన బీజేపీ వారికిప్పుడు ఆపద్భాంధవిగా మారిందని చెప్పవచ్చు. మరో వైపు మునుగోడు ఎన్నిక వరకూ కమ్యూనిస్టు పార్టీలను ఎడమ కంటితో కూడా చూడని టీఆర్ఎస్‌కు ఇప్పుడు బీజేపీ పుణ్యమాని కామ్రేళ్ళతో కలిసి నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అదలా ఉండగా గత కొంతకాలంగా పార్టీలో అసంతృప్తిగా ఉన్న సీనియర్ నేతలకు సైతం స్వయంగా సీఎం కేసీఆర్ టచ్‌లోకి వస్తున్నట్టు తెలుస్తోంది. పార్టీలో తిరిగి వారిని యాక్టివ్ చేసేలా స్పష్టమైన హామీలతో భవిష్యత్‌పై హామీలు ఇస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. మొత్తంగా చూస్తే సిట్టింగ్ ఎమ్మెల్యేలకు పార్టీలో అమాంతం పెరిగిన గౌరవం, సీనియర్ నేతలలో కేసీఆర్ సంప్రదింపులు, కమ్యూనిస్టులు ఇప్పుడు తోడబుట్టిన వారిలా మారడం ఈ పరిణామాలన్నింటికీ బీజేపీయో కారణంగా కనిపిస్తోంది. దీంతో బయటకు చెప్పలేకపోయినా తమ అవసరాని ్న అధిష్టానం గుర్తించేలా చేసిన కమలంపై కొద్దో గొప్పో తమ పార్టీకి పోటీనిచ్చేలా నిలదొక్కుకోవాలన్న ఆకాంక్ష అందరిలోనూ వ్యక్త మవుతున్న పరిస్థితి కనిపిస్తోంది.

# అక్షయ మహిళా డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు



**కరీంనగర్ ఎడ్యూకేషన్, ప్రభాతవార్త:** అక్షయ మహిళా డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక శుభం గార్డెన్స్‌లో నూతన విద్యార్థులకు సీనియర్లు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ఎస్ఆర్ఆర్ ప్రిన్సిపాల్ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ ముందుండాలని పిలపునిచ్చారు. క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అనంతర విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శైలజ, వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి, అధ్యాపకులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం జలాలతో కరీంనగర్ సస్యశ్యామలం

**మొదటి పేజీ తరువాయి...**



కాళేశ్వరం జలాలతో మత్స్య సంపద గణనీయంగా పెరిగిందని తెలిపారు. సిఎం కెసిఆర్ కుల వృత్తులకు జీవం పోసారన్నారు. తెలంగాణ అభివృద్ధిచూసి పెద్ద పెద్ద కంపెనీలన్ని హైదరాబాద్‌కు వస్తున్నాయని తెలిపారు. తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేక ఢిల్లీ, ఆంధ్ర పాలకులు తెలంగాణపై దాడి చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తెలంగాణ వనరులను దోచుకెళ్ళే ప్రయత్నం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సాధించుకున్న తెలంగాణను కాపాడుకునే భాద్యత ప్రజలదే అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తిప్పర్తి లక్ష్మయ్య, జెడ్పిటిసి పురమల్ల లలిత- శ్రీనివాస్, కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రెడ్డవేణి మధు, ఫ్యాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుదర్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీ-ఐలయ్య, జక్కం నర్సయ్య, మడికంటి మారుతి, జువ్వాడి రాజేశ్వర్‌రావు, తిరుపతి యాదవ్, నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్లూబెల్స్‌లో ఫ్రూట్స్‌డే వేడుకలు



**కరీంనగర్ ఎడ్యూకేషన్, ప్రభాతవార్త:** పట్టణంలోని హనుమాన్‌నగర్‌లోని బ్లూబెల్స్ పాఠశాలలో శనివారం ఫ్రూట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం అంతా రంగు రంగుల బెలూన్స్, వివిధ పండ్ల చిత్రాలను వేసి అందంగా అలకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునిత - మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ... పండ్లలో ఉండే పోషకాల గురించి పిల్లలకు వివరించారు. ప్రతి రోజు పండ్లను తినడం వల్ల కలిగే ప్రయోజనాలు, జంక్ ఫుడ్ తినడం వల్ల కలిగే కష్టాలను విద్యార్థులకు వివరించారు. ప్రతి రోజు అందరు వివిధ రకాల పండ్లు తినడం అలవాటుగా మార్చుకోవాలని, తద్వారా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పరిశుభ్రంగా ఉంచాలి

## మరుగుదొడ్లు ఇంకుడు గుంతలు నిర్మాణాలు చేపట్టాలి

## మొక్కలు నాటాలి వాటిని రక్షించాలి

## జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గ్రామాల్లో మరుగుదొడ్లు,ఇంకుడు గుంతలతో పాటు మొక్కలు నాటి వాటిని రక్షించాలని జగిత్యాల జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ పేర్కొన్నారు. శనివారం ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, జిల్లా పరిషత్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో ముఖ్యకార్య నిర్వహణ అధికారి పి.రామానుజాచార్యులు ,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వినోద్, జగిత్యాల జిల్లా పంచాయితీ అధికారి నరేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జెడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి, ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా పల్లె ప్రగతి కార్యక్రమమును చేపట్టి గత 60 సంవత్సరములుగా పెరుకుపోయిన చెత్తను తొలగించి, ప్రజలను చైతన్య వంతులుగా చేశారని అన్నారు. ఇంకుడు గుంతలను పైలట్ ప్రాజెక్ట్‌గా తీసుకొని జగిత్యాల జిల్లాలో ఒక్క ఇంకుడు గుంత కూడా పెండింగ్ ఉండకుండా 100% పూర్తి అయ్యేలా కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించినారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు రాకుండా ప్రతి గ్రామంలో ఫాగింగ్ చేయించాలని, డ్రైనేజిలను శుభ్రపరిచి చెత్తను తొలగించాలని, సానిటేషన్‌ను విషయంలో అధికారులు భాద్యతగా వ్యవహరించాలని తెలిపారు. హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను నిశితంగా పరిశీలించి, పర్యవేక్షించి, ప్రతిచెట్లను కాపాడే భాద్యత తీసుకోవాలని, ఎండిపోయిన మొక్కలను గుర్తించి వాటి స్థానములో కొత్త మొక్కలు నాటాలని ఆదేశించారు. జిల్లా లోని మంకీ ఫుడ్ కోర్టులపై ప్రత్యేక శ్రద్ద తీసుకొని పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.



# జగిత్యాలలో ఎస్సెస్సి స్పాట్ వాల్యూయేషన్ మంజూరు చేయాలి

## విద్యాశాఖ కార్యదర్శికి పిఆర్టీయూ అధ్యక్ష,కార్యదర్శుల వినతి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలో 10వ తరగతి పేపర్ల మూల్యాకణం చేసే విధంగా స్పాట్ వాల్యూయేషన్ కేంద్రం ఏర్పాటు చేయాలని పిఆర్టీయూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు యాళ్ల అమర్‌నాథ్‌రెడ్డి, బోయినపల్లి ఆనందరావులు రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణను కోరారు. శనివారం తొలిమెట్టు కార్యక్రమం మన ఊరు-మన బడి సమీక్షా సమావేశానికి జగిత్యాల జిల్లా కేంద్రానికి విచ్చేసిన విద్యాశాఖ కార్యదర్శి వాకటి కరుణను ఉపాధ్యాయ సంఘం నేతలు యాళ్ల అమర్‌నాథ్ రెడ్డి, బోయినపల్లి ఆనందరావులు కలిసి జగిత్యాల జిల్లాకు 10వ తరగతి స్పాట్ వాల్యుయేషన్ కేంద్రము మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ జి.రవి, అదనపు కలెక్టర్ బిఎస్ లతల సమక్షంలో వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఉపాధ్యాయుల క్యాడర్ స్రైంత్ ఎక్కువ ఉన్న జగిత్యాల జిల్లా అయినప్పటికీ, స్పాట్ వాల్యుయేషన్ సెంటర్ కరీంనగర్లో ఉన్నందున చాలా మంది ఉపాధ్యాయుల సుదూర ప్రాంతాల నుండి కరీంనగర్‌కు వెళ్లి వాల్యుయేషన్ చేయడానికి ఇబ్బంది పడుతున్నారని వారు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. జగిత్యాల జిల్లాలోని ఉపాధ్యాయుల సౌకర్యార్థం ఈ సంవత్సరం నుండి జగిత్యాల జిల్లాలోనే 10వ తరగతి స్పాట్ వాల్యుయేషన్ కేంద్రము ఏర్పాటు చేయాలని వారు విద్యా శాఖ కార్యదర్శి కరుణను కోరారు.

# ఘనంగా ఇందిరాగాంధి జయంతి వేడుకలు



__ప్రభాతవార్త, ఇల్లందకుంట :__
స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధి జయంతి వేడుకలను ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు గూడెపు ఓదెలు మాట్లాడుతూ తొలి మహిళా ప్రధానిగా బడుగు బలహీన వర్గాల పేదరికం రూపుమాపడానికి ' గరీభీ హటావో ' మరియు 20 సూత్రాల పథకంతో అన్ని వర్గాలకు న్యాయం చేశారని అలాగే భారతదేశ మహిళలకు స్ఫూర్తి ప్రధాతగా ఉక్కు మహిళగా ఆదర్శంగా నిలిచారని ఆమె సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొడం శ్రీనివాస్, బొమ్మ శ్రీనివాస్, కళ్ళెం తిరుపతి రెడ్డి, ముద్రబోయిన రాములు, పిట్టల సతీష్, మంకు ఐలయ్య, అన్నరపు సాయి, జిల్లేల జెలం దర్‌రెడ్డి, మదన్ రావు, అరెల్లి రమేష్, గోపాల్‌రెడ్డి, వీరారెడ్డి, వంగ రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు, మరెపల్లి వంశీ, పెద్ది శివ, గుండారపు సాయి కుమార్, దంసాని రమేష్, అప్పాల బబ్లూ, చింతం రాకేష్, ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

## ఎంపి అర్వింద్ ఇంటిపై దాడికి నిరసనగా ఎమ్మెల్సీ కవిత దిష్టిబొమ్మ దహనం

__మల్లాపూర్ - ప్రభాతవార్త :__



ఎంపి అర్వింద్ ఇంటిపై టిఆర్ఎస్ గుండాలు దాడిచేయడం, ఎమ్మెల్సీ కవిత అనుచిత వాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలోని భరతమాత కూడలి వద్ద బిజెపి మండలాధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత దిష్టిబొమ్మను శనివారం బిజెపి శ్రేణులు దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు మాట్లాడుతూ ఎంపి అర్వింద్ ఇంటిపై టిఆర్ఎస్, జాగృతి గుండాలు విచక్షణ రహితంగా దాడులు చేయడం ఎమ్మెల్సీ కవిత వారిని ప్రోత్సాహించడం అప్రజాస్వామికమన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి దాడులకు టిఆర్ఎస్ పార్టీ పాల్పడుతుందని తక్షణమే ఎంపి అర్వింద్ ఇంటిపై దాడి చేసిన గుండాలను ఆరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ సుఖేంధర్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్, పూదరి అరుణ, గుంటుక సదాశివ్, యాదగిరి బాబు, గంగాధర్, ఎర్ర లక్ష్మి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, పందిరి నాగరాజ్, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇంచార్జిలు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సీ కవిత వెంటనే క్షమాపణ చెప్పాలి

### దిష్టి బొమ్మ దగ్దంలో పోలీసులకు, నాయకులకు తోపులాట

### ఉద్రిక్తంగా మారిన భారతీయ జనతా పార్టీ ధర్నా, రాస్తారోకో

__చిగురుమామిడి, ప్రభాతవార్త__



చిగురు మామిడి మండల కేంద్రం లోని బస్టాండు ఆవర ణంలో శనివారం రోజున భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన టీఆర్ఎస్ ప్రభుత్వ దిష్టి బొమ్మతో బాటు ఎంఎల్‌సీ కవిత దిష్టి బొమ్మ దగ్దం చేసే కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. పోలీసులకు, బీజేపీ నాయకులకు పరస్పర తోపులాట జరిగింది. దిష్టి బొమ్మ తగులబెట్టేందుకు నాయకులు, వారించేందుకు పోలీసులు పరస్పరం ప్రయత్నం చేసినప్పటికి దిష్టి బొమ్మను మాత్రం నాయకులు తగులబెట్టారు. పోలీసులను బీజేపీ నాయకులు బలవంతంగా అడ్డుకోవడంతో దిష్టి బొమ్మ దగ్దం చేయటానికి మార్గం సుగమం అయింది. మండల అధ్యక్షుడు దుడ్డెల లక్ష్మినారాయణ మాట్లాడుతూ నిన్న నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ఇంటిపై టీఆర్ఎస్ కిరాయి గుండాలు విచక్షణ రహితంగా దాడి చేయడమే కాకుండా ఇంట్లోని వస్తువులను చిందర వందర చేయడం, ఇంట్లోని దేవుడి ఫోటోలను బయటకు విసిరివేయడం జరిగిందన్నారు. ఏమాత్రం గౌరవం లేకుండా ఎంపి ధర్మపురి అరవింద్‌ను చెప్పుతో కొడతాననడాన్ని బీజేపీ చిగురుమామిడి మండల పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తూ ఎంఎల్‌సీ కవిత దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు పైడిపెల్లి శ్రీనివాస్, పోలోజు సంతోష్, మండల ఉపాధ్యక్షులు బోయిని వంశీకృష్ణ, కంది శంకర్, బుద్దార్థి మహేందర్, సోషల్ మీడియా కన్వీనర్ బోయిని ప్రశాంత్, నాయకులు ముంజ చంద్రయ్య, గార్డాస్ సతీష్, దేవునూరి రాజ్‌కుమార్, చెప్యాల మురళి, పొన్నం శ్రీనివాస్, వంగర మల్లేషం, దాసరి హరికృష్ణ, మంద చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంధిరా గాంధీ జయంతి వేడుకలు

__పెగడపల్లి - ప్రభాతవార్త :__



మాజీ ప్రధాని ఇంధిరా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, ఉపాధ్యక్షులు తడగొండ రాజు, ప్రధాన కార్యదర్శి చాట్ల విజయభాస్కర్, నాయకులు ఒరుగల శ్రీనివాస్, సతీష్ రెడ్డి, పురుషోత్తం, అనీల్, రాకేష్, తోట మల్లేశం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రసాన

__ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :__
పౌష్టికాహారం తీసుకోవడంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎఎన్ఎం శారత తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రసాన, అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరు మాసాలు నిండిన పిల్లలకు అన్నప్రసాన, మూడు సం.లు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం సౌకర్యాలు కల్పించి గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం భవాని, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## అసభ్య పదజాలంతో దూషిస్తూ బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై ఫిర్యాదు

__మల్లాపూర్- ప్రభాతవార్త :__
మల్లాపూర్ మండలానికి చెందిన రిపోర్టర్ నిమిషకవి రాజేష్ తనను మండలంలోని వెంపల్లి గ్రామానికి చెందిన ఇస్లావత్ శంకర్ అసభ్య పద జాలంతో ఫోన్‌లో దూషిస్తూ బెదిరింపులకు పాల్పడ్డాని తెలుపుతూ శనివారం మల్లాపూర్ పోలీస్‌స్టేషన్ కార్యాలయంలో ఎస్సై నవీన్‌కుమార్‌కి ఫిర్యాదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో వైద్య శిబిరం

__కోరుట్ల, ప్రభాతవార్త__
పట్టణంలోని ఆర్టీసీ డిపోలో టీఎస్ ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఆదేశాల మేకు హెల్త్ అండ్ ఫిట్నెస్ గ్రాండ్ ఛాలెంజ్ మెడికల్ క్యాంపు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ డిపో మేనేజర్ లక్ష్మీ ప్రసున్న ఆధ్వర్యంలో ఉద్యోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, పలువురికి ఆరోగ్య సలహాలిచ్చారు. ఈ మేరకు మేనేజర్ లక్ష్మీ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి వైద్య పరీక్షలను చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ ఫోర్‌మెన్ తిరుపతి, ట్రాఫిక్ సూపరెండెంట్ జిపి.సింగ్, ఆర్టీసీ హెల్ కానిస్టేబుల్ మహేందర్‌రెడ్డి, కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రమేష్, సీఆర్‌సీ రామ్మోహన్, ఏడీసీ ప్రకాష్, లక్ష్మణ్, లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## నేడు ముత్తారంకు శ్రీపాద ట్రస్టు చైర్మన్ శ్రీనుబాబు రాక

__ముత్తారం, ప్రభాతవార్త.__
ముత్తారం మండలానికి నేడు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదివారం రానున్నారు. ఇటీవల ఎస్ఐ, కానిస్టేబుల్ రాత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులను కలిసేందుకు ఆయన వస్తున్నారు. అలాగే 8గంటలకు ఓడేడు గ్రామంలో ఆయన సందర్శించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీలు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి తాజా, మాజీ ప్రజాప్రతినిధులతోపాటు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

## పెగడపల్లిలో స్వచ్ఛతా ర్యాలి

__పెగడపల్లి - ప్రభాతవార్త :__



మండల కేంద్రంలో శనివారం ప్రపంచ మరగుదొడ్డి దినోత్సవం సందర్భంగా అధికారులు పెగడపల్లి గ్రామా పంచాయతీ నుండి స్వచ్ఛతా ర్యాలి తీసారు. ఈ సందర్భంగా 2కె నర్ నిర్వహించారు. ప్రతి ఒక్కరు మరుగు దొడ్డిని వాడుతామని , గ్రామాల్లో సంపూర్ణ పారిశుద్యం పాటిస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఎమ్ టిమ్ హరిణి, చీరంజీవి, సర్పంచ్ మేరుగు శ్రీనివాస్, ఎంపివో మహేంధర్, ఉప సర్పంచ్ సాగర్ రావు, నాయకులు గోలి బొమ్మెన స్వామి, ఎపివో వేణు, ప్రధానోపాధ్యాయులు లచ్చయ్య, వార్డు మెంబర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అర్వింద్‌పై దాడి అప్రజాస్వామికం

__జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :__
నిజామాబాద్ ఎంపి, మున్నూరుకాపు కుల బాంధవుడు ధర్మపురి అర్వింద్ ఇంటిపై జరిగిన దాడి అప్రజాస్వామికమని జగిత్యాల జిల్లా, పట్టణ మున్నూరుకాపు నేతలు అన్నారు. శనివారం స్థానిక మున్నూరుకాపు సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశం అనంతరం ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు కాపు నేతలు మాట్లాడుతూ రాజకీయాల్లో పరస్పర వాదోపవాదాలు ఉండాలి కానీ దాడులకు పాల్పడడం అప్రజాస్వామికమన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడే వారిపై వెంటనే చర్యలు చేపట్టాలని వార డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి రాజ్‌కుమార్, జిల్లా కోశాధికారి దీటివ అంజయ్య పటేల్, పట్టణ అధ్యక్షురాలు రంగు గోపాల్, సిరిపురం రాజేశ్, ఆడప గంగరాం, వొడ్నాల రాజశేఖర్, తాండ్ర సురేంధర్, పుప్పాల అశోక్, కొక్కు గంగాధర్, జంగిలి రవి, జంగిలి చంద్రమౌళి, జున్ను రాజేంధర్, తిరుపురం రాంచందర్, ముద్దం రాములు, తీగల సూర్య, అమిరిశెట్టి మల్లారెడ్డి, కొత్త నరేష్, ఆరె రాజన్న, మాసం రమేష్, తిరుపురం సాయికృష్ణ, జున్ను సంతోష్, సంఘ నాయకులు పాల్గొన్నారు.

**CHANGE NAME**
**BISMILLA BHI W/O SYED HUSSAIN** HOME MAKER **R/O H.NO 1-3-42 PRAKASHAM ROAD KORUTLA TOWN JAGTIAL DISTRICT HOLDER OF PASSPORT NO G0366722 SHALL HENCEFORTH BE KNOWN AS BISMILLAH BEE W/O SYED HUSSAIN**

వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**
★ **I, Syed Saiduddin** S/o Syed Saifuddin residing at ANO 6-3-47/1, Khanpura, Karimnagar, Telangana-505001 have Changed my Name to **SYED SAYID UDDIN.**
(Ro.No. 40218)

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# కళ్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డలకు వరం

**-టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డా.సంజయ్**

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*

కళ్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డలకు వరం అని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డా.సంజయ్ తెలిపారు. శనివారం మల్లాపూర్ మండల కేంద్రంలోని స్థానిక వెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తనయుడు, టిఆర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. ఆయా గ్రామాలకు చెందిన 58మంది కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు రూ.58,06,728లక్షల చెక్కులను, 101 మంది సిఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు రూ.37,15,000లక్షల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డా.సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో సిఎం కెసిఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారమే ఆసరా పెన్షన్, రైతుల కొరకు రైతు భీమా, రైతు బంధు, 24గం.ల ఉచిత కరెంట్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. గతంలో ఆడపిల్ల పెళ్ళి చేయడానికి అప్పు చేసే పరిస్థితి ఏర్పడేదని నేడు టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సిఎం కెసిఆర్ దూరదృష్టితో ఆలోచించి ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ వర్గాల ఆడపిల్లలకు అన్ని వర్గాల ప్రజలకు అన్నగా నిలిచాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి సరోజన ఆదిరెడ్డి, టిఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, వైస్ ఎంపిపి నాగేష్, సీనియర్ నాయకులు డీలర్ మల్లయ్య, శరత్‌గౌడ్, కొమ్ముల జీవన్‌రెడ్డి, క్యాతం జీవన్‌రెడ్డి, క్యాతం సురేష్, రామ్‌రెడ్డి, లింగస్వామిగౌడ్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు గోవింద్‌నాయక్, జోగుల మమ తారాజేష్, సిరిపురం రవీంధర్, మహిళ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఉత్తర నక్షత్ర వేడుకలు

*కోరుట్ల, ప్రభాతవార్త*



కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా శ్రీఅయ్యప్పస్వామి జన్మనక్షత్రమైన ఉత్తర నక్షత్రాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో స్వామివారి మూలవిరాట్టుకు తులసి మాలలు, పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు పాలెపు రాముశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అర్చనలు, పూజ కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఆలయ గౌరవాధ్యక్షుడు చిదురాల నారాయణ గురుస్వామిచే అయ్యప్ప దీక్ష తీసుకునే స్వాములకు మాలధారణ చేశారు. ప్రతి నెల మాస శివరాత్రిన నిర్వహించే శ్రీగణపతి హవన సహిత రుద్ర చండీ హోమం ఈ నెల 22వ తేది మంగళవారం చేపట్టనున్నట్లు ఈ యాగంలో పాల్గొనే భక్తులు ముందుగా ఆలయంలో పేరు నమోదు చేయించుకోవాలన్నారు. ఆలయంలో ఈ నెల 29న సుబ్రహ్మణ్య షష్టి, డిసెంబర్ 1న ఆలయంలో దీక్ష స్వాములకు నిత్యాన్నదాన ప్రారంభం, 6న ఆరట్టు ఉత్సవం, 12న మాసశివరాత్రి ఛండీ హోమం, డిసెంబర్ 27న అయ్యప్ప జాతర, 1న లక్షపుష్పర్చన, జనవరి 14న మకర సంక్రాంతి వేడుకలను అంగరంగ వైభవంగా చేపట్టనున్నట్లు తెలిపారు. శనివారం వకు 122మంది భక్తులు అయ్యప్పమాల స్వీకరించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, ఆలయ కమిటీ నిర్వాహకులు, అర్చకులు పాల్గొన్నారు.

## మహా పాదయాత్ర కరపత్రం ఆవిష్కరణ

*రాయికల్, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో యాదవ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, 1955నుండి 1970వరకు అమలులోకి ఉన్న అర్ధ సంచార జాతులకు రిజర్వేషన్ పునరుద్దరించాలనే డిమాండ్‌ల సాధనకై యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ ఈ నెల 20న తలపెట్టిన మహాపాదయాత్ర కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాయికల్ మండలాధ్యక్ష, కార్యదర్శులు గడ్డం మల్లారెడ్డి యాదవ్, కాశవేని రాజేష్ యాదవ్‌ల నేతృత్వంలో ఉద్యోగుల సంఘు రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల స్వామియాదవ్, రాష్ట్ర కార్యదర్శి గంగుల శ్రీనివాస్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దానవేని చిన్నమల్లయ్య, జక్కుల వెంకటస్వామి, దానవేని రాముయాదవ్, జక్కుల స్వామియాదవ్, సతీష్, రాజేశం, వెల్పుల మల్లేష్, ప్రశాంత్, తిరుపతి, స్వామి, కొమురయ్య, వెంకటేష్, మల్లయ్య, నవీన్, విక్రమ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## ఖబడ్డార్ అరవింద్, అరవింద్ భేషరత్‌గా క్షమాపణ చెప్పాలి

**-జాగృతి యూత్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్**

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*



మండలంలోని కుస్తాపూర్ గ్రామంలో తెలంగాణ జాగృతి జిల్లా యూత్ జిల్లా అధ్యక్షుడు గణవేని మల్లేష్‌యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ఎంపి అర్వింద్ ధర్మపురి కవిత కాంగ్రెస్‌లో చేరడానికి మల్లిఖార్జున కార్గేతో ఫోన్‌లో మాట్లాడిందని నిరాధారమైన అనుచిత వాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ ఎంపి అర్వింద్ దిష్టిబొమ్మను శనివారం దహనం చేశారు. ఈ సందర్భంగా జాగృతి జిల్లా యూత్ అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితపై ఇకనుండి నిరాధారమైన ఆరోపణలు చేస్తే గుడ్డలుడదీసి కొడతామని హెచ్చరించారు. నియోజకవర్గ అభివృద్ధి చేయడానికి నిధులు తీసుకరావడం చేతకాదు, పసుపుబోర్డు తీసుకొస్తానని బాండ్ పేపర్ రాసిచ్చి రైతులను మోసం చేసిన బట్టబాజ్ అర్వింద్ రైతులకు క్షమాపణ చెప్పే వరకు నియోజకవర్గంలో తిరగనివ్వబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా నాయకులు పొట్టుపల్లి చిన్నయ్య, తుమ్మ గంగాధర్, పోతారపు రమేష్, తోట రాజతిరుపతి, తోట్ల శ్రీనివాస్, కండేలా నాగరాజు, దేవా సునీల్, లింగన్న, సుద్దపల్లి లింగమూర్తి, మహేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## సీయం సహాయనిధి చెక్కుల అందజేత

*కథలాపూర్, ప్రభాతవార్త*



మండలంలోని భూషణ్‌రావుపేట్ గ్రామానికి చెందిన గుండోజి శోభ రూ.60వేలు, గుండోజి మురళిలకు రూ.45వేల చెక్కులు వేములవాడ నియోజకవర్గ ఎమె మ్మెల్యే రమేష్‌బాబు సహకారంతో మంజూరైన సీయం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలకు గురై ఆర్థిక ంగా నిలదొక్కుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా, బాపురెడ్డి పాల్గొని షుగర్ పరీక్షలు నిర్వహించుకున్నారు. క్లబ్ సభ్యులు సుమారు 70మంది గ్రామస్థులకు ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహించి, షుగర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, రైతు సమితి సభ్యులుమహేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు రామకృష్ణ, జనార్ధన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి గంగారెడ్డి, కృష్ణారెడ్డి, వినోద్‌రావు, అంజయ్య, రవి, భాస్కర్, క్లబ్ అధ్యక్షుడు తాళ్లపల్లి సతీష్‌గౌడ్, నాయకులు జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## అనారోగ్యంతో బాధ పడుతున్న కాంగ్రెస్ నేతకు పరామర్శ

*ముత్తారం, ప్రభాతవార్త.*



ముత్తారం మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బండ రాజిరెడ్డి అనారోగ్యంతో బాధ పడుతుండగా ఆయనను ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, సర్పంచ్ తూటి రజిత రఫీ శనివారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గాదం శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు అనుము సమ్మయ్య, యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్, సీనియర్ నాయకులు బక్కతట్ల కుమార్, పోతారం మాజీ ఎంపిటిసి సమ్మయ్య, చెలుకల జితేందర్, తీగల సత్యనారాయణ రావు, దాసరి చంద్రమౌళి, చేరాల వెంకట్రాజం, ఆలగం సంపత్, రాపెల్లి సురేందర్, మల్యాల బాలు, రత్న నాగరాజు తదితరులున్నారు.

## అడవీ శ్రీరాంపూర్ తెరాసా మహిళ గ్రామ కమిటీ ఎన్నిక

*ముత్తారం, ప్రభాతవార్త.*



మండలంలోని అడవీశ్రీరాంపూర్ గ్రామ తెరాసా మహిళా కమిటీ ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప చంద్రమౌళి, మండల యూత్ అధ్యక్షులు రాగుల సతీష్ ఆధ్వర్యంలో ఈ కమిటీ ఎన్నిక శనివారం నిర్వహించారు. గ్రామ అధ్యక్షురాలుగా కలల సరోజన, ఉపాధ్యక్షురాలుగా నిమ్మతి ప్రేమలత, మేర్గు మంజూల, మాదాసి కవిత, ప్రధాన కార్యదర్శిగా టి.రాధిక, కార్యదర్శిగా బోనగాని హారిక, సహాయ కార్యదర్శిగా శీలం విమల, రత్న ఓదక్క, కోశాధికారిగా ఓడ్నాల విజయ, ప్రచార కార్యదర్శిగా బోగం మల్లీశ్వరీ, కార్యవర్గ సభ్యులుగా పెయ్యల మౌనిక, నీరటి రాధా, బొమ్మెల్ల లలిత, ఎర్రం లక్ష్మిలు ఎన్నికయ్యారు. కాగా వీరికి మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప చంద్రమౌళి నియాకపు ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్, ఉప సర్పంచ్ మద్దెల దివాకర్, గ్రామ తెరాసా అధ్యక్షుడు నిమ్మతి రమేష్, మాజీ సర్పంచ్ దుబాసి శ్రీనివాస్, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు భూపెల్లి మొగిలి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ గట్టు రమేష్ తదితరులున్నారు.

## ఝాన్సీలక్ష్మీబాయి జయంతి వేడుకలు

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



పట్టణం లోని శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠ శాలలో వీరనా రిమణి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రజిని మాట్లాడుతూ లక్ష్మీబాయి జీవితాన్ని విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మొదటి స్వాతంత్ర్య పోరాటంలో లక్ష్మీబాయి అతి చిన్న వయసులోనే బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా నాయకత్వం వహించి ముందుకు వెళ్లిందన్నారు. ఆమె పోరాట ప్రతిమను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు నేటి సమాజంలో జరుగుతున్న పరిణామాలపై ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ సమస్యలను అధిగమించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు కె.నితిన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

## దారి పొడవునా ధాన్యం కుప్పలు, ప్రయాణికులకు పొంచున్న ముప్పు

### - పట్టించుకోని అధికారులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై దారి పొడవునా రైతులు ధాన్యం కుప్పలు పోయడంతో ప్రధాన రహదారిపై ప్రయాణికులకు ప్రమాదకరంగా మారింది. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు కల్లాల్లో పోయాల్సిన ధాన్యాన్ని ప్రధాన రహదారికి ఇరువైపులా ఇష్టం వచ్చిన్నట్లు ఆక్రమించుకొని కుప్పలు పోయడంతో ప్రమాదాలు ఎక్కువ జరిగే అవకాశాలు ఉన్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని అటువైపుగా ప్రయాణికులు ప్రయాణం కొనసాగిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా వరి ధాన్యం కుప్పలు పోయడమే కాకుండా ధాన్యం కుప్పలపైకి వాహనాలు రాకుండా బండరాళ్లు, కర్రలు పెడుతున్నారు. ఇదంతా జరుగుతున్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండటం పట్ల ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేలుకొని ప్రమాదాలు జరగక ముందే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## మనోవిజ్ఞాన యాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



మనోవిజ్ఞాన యాత్ర తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మనో విజ్ఞాన యాత్రను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ప్రారంభించారు.శనివారం జిల్లా మనో విజ్ఞాన యాత్ర జిల్లా కేంద్రంకు చేరుకోగా జెండా ఊపి బస్సు యాత్రని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో మంది వృధ్ధులకి స్టూడెంట్స్‌కి యువతకి పెన్షనర్లకు వివిధ వర్గాల వారిని ప్రపంచంలో జరుగుతున్న ఎన్నో విషయాలపైన జ్ఞానాన్ని పెంపొందించడానికి మనోవిజ్ఞాన యాత్ర ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.అనంతరం సూపర్ ఫౌండేషన్ యువతకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.బీహార్ నుంచి ప్రారంభించి తెలంగాణ,ఆంధ్రకు బయలుదేరిన హెల్త్ గురించి కానీ సైబర్ నేరాల గురించి కానీ అన్ని విషయాలపై అవేర్నెస్ కల్పిస్తున్న ఈ మనోవిజ్ఞాన యాత్రకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

# ముత్తారంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.

భారత దేశ మొట్ట మొదటి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ 105వ జయంతి వేడుకలను ముత్తారం మండలంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. శనివారం ముత్తారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె ప్రధానిగా దేశానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. ఉక్కు మహిళ ఇందిరా గాంధీ ఆశయాలను ప్రతీ ఒక్కరూ కొనసాగించాలని ఆయన



పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గాదం శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు అనుము సమ్మయ్య, యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్, సీనియర్ నాయకులు బక్కతట్ల కుమార్, పోతారం మాజీ ఎంపిటిసి సమ్మయ్య, చెలుకల జితేందర్, తీగల సత్య నారాయణ రావు, దాసరి చంద్రమౌళి, చేరాల వెంకట్రాజం, ఆలగం సంపత్, రాపెల్లి సురేందర్, మల్యాల బాలు, రత్న నాగరాజు తదితరులున్నారు.

# విమర్శలు మాని ధాన్యం కొనుగోలు చేయండి

### ధాన్యం సంచికి 4 కిలోలు కట్ చేస్తున్నా పట్టించుకోవడం లేదు
### ఉమ్మడి రాష్ట్రంలో కల్లాల వద్దే కొనుగోలు చేశాం
### పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

రైతులు ధాన్యం కుప్పల వద్ద పడిగాపులు కాస్తున్నారని, సంచికి 4 కిలోలు కట్ చేస్తున్నారని, అధికారులు,ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రశ్నించారు.శనివారం ఇందిరాగాంధీ జయంతి వేడుకల అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు.సమస్యను పక్కదారి పట్టించేదుకు టిఆర్ఎస్,బిజెపి ఒకరిపై ఒకరు వ్యక్తిగత విమర్శలు చేసుకుంటున్నారు. కేంద్రం కొనుగోలు చేయడం లేదని రాష్ట్రం, రాష్ట్రం సహ కరించడం లేదని కేంద్రం ఒకరిపై ఒకరు ఆరో పణలు చేసు కుంటూ, సమ స్యను పక్కదారి పట్టిస్తున్నారని, ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లు తరుగు పేరిట కొత్త విధిస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, స్థానిక నాయకులు ఏం చేస్తున్నారు. మీకు బాధ్యత లేదా అని నిలదీశారు.త్వరిగతిన ధాన్యం కొనుగోలు చేయాలని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో కల్లాల వద్దే ధాన్యం తాలు,తప్పా తరుగు లేకుండా కొనుగోలు చేశామన్నారు.సమాజానికి



సమస్యలు పరిష్కారం కావాలి.కేంద్రం రాష్ట్రం ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్న తోడు దొంగలు అని జీవన్‌రెడ్డి ధ్వజమెత్తారు.ఒకరిపై ఒకరు ఆరోపణలు మాని విధానాలపై చర్చించ ఒడనీ అన్నారు. సమస్యలు పక్కదారి పట్టిం చేందుకు వ్యక్తిగత విమర్శలు చేసుకుంటు న్నారని విమర్శించారు.

## పాత్రికేయుడు శ్రీనివాస్ సేవలు మరువలేనివి

### కళాశ్రీ గుండేటి రాజు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



సీనియర్ పాత్రికేయుడు స్వర్గీయ కుర్మాచలం శ్రీనివాస్ సేవలు మరువలేనివి అని కళాశ్రీ గుండేటి రాజు అన్నారు.శనివారం రోజున స్థానిక గుట్ట రాజేశ్వర స్వామి సన్నిధిలో గల శ్రీ శివ గాయత్రి వృద్ధాశ్రమంలో స్వర్గీయ శ్రీనివాస్ మిత్రబృందం తృతీయ వర్ధంతి వేడుకలు నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,రెండు నిమిషాలు మౌనం వహించి నివాళులర్పించారు.అనంతరం ఆశ్రమ అనాధ వృధ్ధులకు అన్నదానం గావించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తనదైన శైలిలో వార్త కథనాలను వ్రాసి పాఠకులలో చెరగని ముద్ర వేసుకున్న పాత్రికేయుడు అని,పాత్రికేయుల సమస్యలకై పోరాడిన వ్యక్తి భౌతికంగా లేకున్నా ఆయన ఆశయ సాధనలో మన మధ్య నిరంతరం స్మృతీ పథంలో ఉన్నాడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మిత్రులు కళాశ్రీ గుండేటి రాజు,బండ శంకర్,బాలే శంకర్,రంగు రాజయ్య,కె.బాపురెడ్డి,ఎలిమిల్ల సత్తయ్య,సూరజ్ శివ శంకర్,పాత్రికేయులు వేణు,ప్రదీప్,గంగాధర్,ధ్యావర సంజీవ్‌రాజు,గుర్రం చంద్రశేఖర్,తిరుణగిరి శ్రీనివాస్,ఆశ్రమ వృధ్ధులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు కళ్యాణ మండపానికి నిధులు మంజూరుకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల అర్బన్ మండల తిప్పనపేట గ్రామంలో మున్నూరుకాపు కళ్యాణ మండపం నిధుల కొరతతో ఆగిపోయినందువల్ల నిధుల మంజూరుచేసి మున్నూరుకాపు సంఘ కళ్యాణ మండపం నిర్మాణం పూర్తి చేయుటలో సహకరించాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేసిన జగిత్యాల రామాంజనేయ మున్నూరుకాపు సంక్షేమ మండలి సభ్యులు.దీనికి ఎమ్మెల్యే సంజయ్ సానుకూలంగా స్పందించి నిధుల మంజూరుకోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర సెక్రెటరీ జనరల్ హరి అశోక్ కుమార్,సీనియర్ న్యాయవాది గోవిందుల రాజన్న,మున్సిపల్ కౌన్సిలర్లు తోట మల్లికార్జున్,కూసురి అనిల్‌కుమార్,జిల్లా నాయకులు బాధినేని రాజేంధర్,బండారి రాజ్‌కుమార్,జంగిలి మల్లికార్జున్,అంగలి రాజం,దీటి అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## భక్తి పారవశ్యంలో సుదర్శన యాగం

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

భక్తి పారవశ్యంలో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం వెల్లివిరుస్తుంది.శనివారం గత 9 రోజులుగా నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మి నారాయణ సుదర్శన యాగం సోమవారంతో ముగియనుంది.యాగశాలలో దుష్టగ్రహ, బాధా నివారణకు శ్రీ నరసింహ ఇష్టి,జ్ఞాన జ్ఞానాకృత, సర్వవిధ, పాప నివారణకు శ్రీమన్నారాయణ,ఇష్టి యాగాలను నిర్వహించారు. శ్రీలక్ష్మి నారాయణ మహా క్రతువులో భాగంగా పెరుమాళ్ల స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం వేద మంత్రోచ్ఛా రణలతో నిర్వహించి,యాగం తిలకించేందుకు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నంబి పార్థ సారథి,నంబి రాంగోపా లచార్యులు, నంబి నృసింహాచార్యులు,నంబి మధు సూదనచార్యులు, నంబి విష్ణు స్వామి, భక్తులు పాల్గొన్నారు.

## సెర్ప్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలం కల్లెడ,తకళ్లపల్లి,అనంతారం గ్రామాల్లో సెర్ప్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం జిల్లా సెర్ప్ మార్కెటింగ్ అధికారి జెడి.మల్లేషం సందర్శించారు.కొనుగోలు ప్రక్రియకి సంబంధించి నిర్వహకులు పుస్తకాలలో సక్రమంగా నమోదు చేయాలని,రైతులకు సంబంధించి తప్పనిసరిగా ఆ రైతు ఆధార్ కార్డు,పట్టా పాస్‌బుక్,బ్యాంక్ ఖాతా జిరాక్స్ ప్రతులు తీసుకొని ఫైలింగ్ చేయాలని ఇబ్బందులు లేకుండా



కొనుగోళ్లు వేగంగా పూర్తి చేయాలని అన్నారు.ఎపిఎం వోదెల గంగాధర్,సిసిలు కోలా సత్యం,సిహెచ్.సంతోష్,కమిటీ సభ్యులు,సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

భారతదేశ మాజీ ప్రధానమంత్రి దివంగత ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు ఆదేశాల మేరకు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా శనివారం పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పట్టణాధ్యక్షుడు మాట్లాడుతూ భారతదేశ మహిళా ప్రధాన మంత్రిగా ఇందిరాగాంధీ దేశానికి ఎన్నో సేవలు అందించారాని కేంద్ర మంత్రిగా, ప్రధానమంత్రిగా దేశ ప్రజలకు ఎనలేని సేవలు చేశారాని గుర్తుకు చేశారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి నిరంతరం పాటు పడ్డారాని తెలిపారు. ప్రజల సంక్షేమానికి కొత్తకొత్త సంస్కరణలు ప్రవేశ పెడుతూ అద్భుతమైన పాలన అందించారాని



తెలిపారు. ప్రజలకు ఆమె అందించిన సేవలు చిరస మ్రరణీయంగా నిలిచిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బర్ల అర్జున్, వంశీ, విమల్, సలీం, మహేష్, నసీరుద్దిన్, వికాస్, రక్షిత్, తదితరులు పాల్గొన్నారు.

**కొమొరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో....**

మాజీ ప్రధాని, స్వర్గీయ ఇందిరాగాంధీ 103వ జయంతిని పుర ష్కరించు కుని పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్ర పటానికి కా ంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమొ రెడ్డి లింగారెడ్డి శని వారం పూలమాల వేసి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి మహిళా ప్రధానిగా నిలిచిన గొప్ప వ్యక్తి అని, దేశ భవిష్యత్ కోసం చేసిన సంస్కరణ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ గంగోని బాలయ్య, శంకర్‌గౌడ్, మైనార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## ఘనంగా ఎబివిపి ఆద్వర్యంలో స్త్రీ శక్తి దివస్ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



ఎబివిపి చొప్పదండి శాఖ ఆద్వర్యంలో స్థానిక శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఝాన్సీ లక్ష్మిబాయి జయంతి (స్త్రీ శక్తి దివస్) సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అద్యక్షులు బీనవేని వరుణ్, కళాశాల కార్యదర్శి నెళ్ల అంకిత, నగర మహిళ కన్వీనర్లు బొడిగే ఆపర్ణ, పోలం అఖిల తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- ఎంపిపి చిలుక రవీందర్**

చొప్పదండి ప్రభాతవార్త:



మండలపరిధిలోని కాట్నపల్లిగ్రామ పంచాయితి నందు ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం సందర్భంగా స్వచ్ఛత ర్యాలి, స్వచ్ఛత రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అథితిగా ఎంపిపి చిలుక రవీందర్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వచ్ఛత కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించడం చాలా మంచి ఉద్దేశమని అన్నారు. ప్రజలకు వ్యక్తిగత పరిసరల పరిశుభ్రతపై మంచి అవగాహన కలుగుతుందని అన్నారు. ప్రజలు ఆరోగ్యంగ ఉంటారని తెలిపారు. అనంతరం గ్రామ స్వచ్ఛ సేవకులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగంపల్లి లావణ్య, ఎంపిడిఒ స్వరూప, ఎంపిఒ రాజగోపాల్, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, మాజీ ఎంపిటిసి గాజంగి రాములు, వార్డు సభ్యులు, ఎఎన్ఎం ఆశా వర్కర్లు, విద్యార్థులు, గ్రామ పంచాయితి కార్యదర్శి స్వరూప, స్వచ్ఛ సేవకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మరుగుదొడ్ల దినోత్సవం

రామడుగు ప్రభాతవార్త:



అంతర్జాతీయ మరుగుదొడ్ల దినోత్సవాన్ని శనివారం మండల కేంద్రంలోని పంచాయితీ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈసందర్భంగా రామడుగు గ్రామ పంచాయితి పాలక వర్గం సభ్యులు విద్యార్థి అంగన్‌వాడి సిబ్బంది, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు వీధుల వెంబడి ర్యాలీ నిర్వహించారు. అనంతరం మరుగుదొడ్లను వాడుకునే విధానం వాటి పరిశుభ్రత గురించి పంచాయితి కార్యాలయంలో వివరించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంజాల ప్రమీల జగన్‌మోహన్ గౌడ్, ఎంపిడిఒ ఎన్ఆర్ మల్హోత్రా, ఎంపిఒ రాజశేఖర్ రెడ్డి, సెక్రటరి రేవంత్ రెడ్డి, ఉపసర్పంచ్ రాజేందర్, వార్డు సభ్యులు ఆరోగ్యశాఖ నారాయణ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాడి కౌశిక్‌రెడ్డిని భర్తరఫ్ చేయాలి

**- మాలమహానాడు అద్యక్షులు కునమల్ల చంద్రయ్య**

చొప్పదండి ప్రభాతవార్త:



దళిత జడ్పీ చైర్మెన్ కనమల్ల విజయ పట్ల అగ్రవర్ణ కుల దురంకారంతో వ్యవహరిస్తున్న టిఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని మండల మాల మహానాడు అద్యక్షులు కునమల్ల చంద్రయ్య డిమాండ్ చేశారు. పట్టణ ంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా జడ్పీ చైర్మెన్ విజయ పట్ల కుల దురంకారంతో మహిళలు అనే గౌరవం లేకుండా ఆమెకున్న హోదాను లెక్కచేయకుండా అవమానిస్తూ మానసిక క్షోభకు గురిచేస్తూ విధులకు ఆటంకం కలిగిస్తున్నారని, వెంటనే చైర్మెన్ విజయకు బహిరంగంగా క్షమాపన చెప్పాలని మండల మాల మహానాడు తరుఫున డిమాండ్ చేస్తూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సంయుక్త కార్యదర్శి పురుసొత్తం కనుకయ్య, పట్టభద్రుల సంఘం ఉపాధ్యాక్షులు బత్తుల నరేంద్ర, కదారి గంగరాజు, రాజలింగం, సంబోజి సునిల్, ఎలుగు రాజేందర్, గోపాల నర్సయ్య, సోషల్ మీడియా కన్వీనర్ నర్సింగం, తదితరులు పాల్గొన్నారు.

## వర్షకొండలో ఘనంగా ప్రపంచ టాయిలెట్స్ దినోత్సవం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మండలంలోని వర్షకొండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ టాయిలెట్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు, గ్రామస్థులచే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మానవ జీవన ప్రమాణాలను మెరుగపరచడం కోసం, ప్రతి కుటుంబానికి టాయిలెట్స్ తప్పనిసరిగా ఉండాలన్నదే ఈ రోజు మఖ్యోద్దేశం అని తెలుపుతూ అందరికి పారిశుద్ధ్యాన్ని సాధించడం, బహిరంగ మల విసర్జనకు ముగింపు పలికేందుకు ప్రతి ఒక్కరు సహకరిస్తామని స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంతుల శ్యామల తుక్కారాం, ఎంపిటిసి వెంకట్, ఉపసర్పంచ్ మంగిలిపెల్లి లక్ష్మన్, వార్డు సభ్యులు దశరథం గౌడ్, పంచాయితీ కార్యదర్శి రాకేష్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోపాల్‌రావుపేటలో సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేయాలి

రామడుగు ప్రభాతవార్త:



గోపాల్‌రావుపేట గ్రామానికి మంజురైనా సెంట్రల్ లైటింగ్‌ను తొందరగా ఏర్పాటు చేయాలని బిజేపి నాయకులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగోపాల్‌రావుపేట గ్రామంలో సెంట్రల్ లైటింగ్ మంజూరై సంవత్సరాలు గడుస్తున్న ప్రారంభించకుండా స్వార్థప్రయోజనాల కోసం ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ చొప్పదండి పట్టణంలో అభివృద్ధి పనులు ప్రారంభించడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ప్రజల సౌకర్యం కోసం ఇప్పటికైనా సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభించాలని లేని పక్షంలో ఎమ్మెల్యే గ్రామంలోకి వస్తే గ్రామస్తుల సహకారంతో అడ్డుకుని పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అసెంబ్లి కన్వీనర్ జిన్నారం విద్యాసాగర్, మండల ప్రధాన కార్యదర్శి పొచంపెల్లి నరేష్, మండల ఉపాధ్యాక్షులు కల్లెం శివ, మండల యువమోర్చా ఉపాధ్యాక్షులు బండారి శ్రీనివాస్, వార్డు సభ్యులు పల్లపు చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు ఐక్యవేదిక ఆధ్వర్యంలో కవిత దిష్టిబొమ్మ దగ్ధం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



నిజామాబాద్ ఎంపి అర్వింద్ ధర్మపురి ఇంటిపై టిఆర్ఎస్ గుండాల దాడిని, చేసిన అనుచిత వాఖ్యలను ఖండిస్తూ పట్టణంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ముందు మున్నూరు కాపు ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించి కవిత దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే ఎమ్మెల్సీ కవిత ఎంపి అర్వింద్‌కి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేదా ముమ్ముందు కార్యాచరణ సిద్ధం చేసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కవితకు కుల అహంకారం ఎక్కువైందని మున్నూరు కాపుల ఎదుగుదలని జీర్ణించుకోలేకపోతుందని అందుకే ఆమె, సిఎం కెసిఆర్‌లు కలిసి మున్నూరు కాపు బిడ్డ అయిన అర్వింద్‌పై తరుచు దాడులు చేస్తున్నారాని కవితకు మున్నూరు కాపులు రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతారాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్గం నరేష్, బొడ్ల రమేష్, పుప్పాల నాగేష్, దొనికెల నవీన్, ఆకుల శ్రీనివాస్, తోట ప్రసాద్, భాస్కర్, బైన మహేష్, బొడ్ల నరేష్, లింగారెడ్డి, నరేష్, కోల రాజేంధర్, ఆనంద్, నత్తి లక్ష్మణ్, కిరణ్, జెట్టి రూపేష్, శంకర్, జలపతి, బొడ్ల గౌతమ్, మార్గం మారుతి, మల్లేష్, కిరణ్, కుంట శ్రీకాంత్, అజయ్, అరిగెల అజయ్, రాజరెడ్డి, నరేష్, బండి మురళి, తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా పని చేయాలి

**- బిసి జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు**

**కొసిగి మురళీకృష్ణ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



జనాభాలో అధిక శాతం ఉన్న బిసి చేతికి రాజ్యాధికారం దక్కే దిశలో ప్రతీ ఒక్కరూ పని చేయాలని బిసి జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు కొసిగి మురళీ క్రిష్ణ పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిసిలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను ఏవిధంగా పొందవచ్చుననే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, జాగృతం చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బిసిల జనాభా అధికంగా ఉన్న నియోజక వర్గాలలో బలమైన బిసి అభ్యర్థికి బిసి జాగృతి మద్దతుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా పెంట రాజేష్‌ను నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. పలు సంఘాలకు చెందిన నాయకులు పెంట రాజేష్ ఆధ్వర్యంలో బిసి జాగృతిలో చేరగా, రాష్ట్ర అధ్యక్షుడు వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. సమావేశంలో నరెడ్ల శ్రీనివాస్, సత్యదేవి, బొలిశెట్టి లక్ష్మణ్, తూముల శ్రీనివాస్, వేల్పుల సతీష్, తోట శ్రీధర్, ముప్పిడి బాలు, ఇసుగాల వెంకట రమణ, నూనె శరత్ మోహన్ తదితరులున్నారు.

## ఎంపీ ఇంటిపై దాడి అప్రజాస్వామిక

రామగిరి, ప్రభాతవార్త.



నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిపై తెరాసా నాయకుల దాడి అప్రజాస్వామికమని రామగిరి బిజెపి నాయకులు మోలుమూరి శ్రీనివాస్ ఖండించారు. రామగరి మండలం సెంటినరీకాలనీలో శనివారం ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడిన ఒక ఎంపీ ఇంటిపై తెరాసా నాయకుల ప్రత్యక్ష దాడులను తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దుర్ఘటనలు పునరావృతమైతే చర్యకు ప్రతి చర్య తప్పదని హెచ్చరించారు. రానున్న కాలంలో తెలంగాణలో కూడి బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఊదరి కొమురయ్య, యాట భూమేష్, తొట్ల రాజు, రేణికుంట్ల విజయ్ తదితరులున్నారు.

## మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 105వ జయంతి వేడుకలను ఐఎన్‌టియుసి, కాంగ్రెస్ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలో శనివారం నిర్వహించారు. ఐఎన్‌టియుసి రామగుండం మున్సిపల్ ప్రెసిడెంట్ టి.పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఐఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుమ్మడి కుమారస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఐఎన్‌టియుసి నాయకులు, కార్యకర్తలకు ఐడి కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగ లక్ష్మిపతి గౌడ్, తిప్పారపు శ్రీనివాస్, సింహాచలం, బొమ్మక రాజేష్, బర్ల మనోహర్, గట్ల రమేష్, గడ్డం సత్యనారాయణ తదితరులున్నారు.

## ఛలో కలెక్టరేట్

**రైతు ఐక్యవేదిక జగిత్యాల**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను నిండా ముంచుతున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన ధర్నా,ఛలో జగిత్యాల సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక కొత్త బస్టాండ్ నుండి జిల్లా కలెక్టరేట్ వరకు రైతుల భారీ ర్యాలీ,అనంతరం కలెక్టరేట్ కార్యాలయం ముందట ధర్నా కార్యక్రమం,రైతులు రైతు బిడ్డలు యువరైతులు అంతా కలిసి కట్టుగా రావాలని,మన సమస్యలను ప్రభుత్వానికి వినబడేలా కనబడేలా చేద్దామని,రాజకీయాలకు అతీతంగా ప్రతిరైతు పాల్గొని విజయవంతం చేయాలని,ప్రభుత్వం రైతుల పట్ల అవలంబిస్తున్నా నిర్లక్ష్య ధోరణికి రైతులంతా కలిసి ధర్మం విజయవంతం చేయాలని రైతు నాయకులు పేర్కొన్నారు.

## ఘనంగా సత్య సాయి బాబ జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :



భగవాన్ సత్య సాయి బాబా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య సాయి సేవ సమితి అధ్వర్యంలో 97 జయంతి సందర్భంగా ఉదయం 5గంటలకు సుప్రభాతం స్వామి వారి పల్లకి సేవలో ఊరేగింపు నిర్వంహించారు. లలిత సహస్ర పారాయణం కుంకమార్చ,108 మంది సుహసినితో పూజలు నిర్వహించారు.

## ప్రతీ ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

రామగిరి, ప్రభాతవార్త.



ప్రతీ ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో మరుగుదొడ్లను నిర్మించుకోవాలని సర్పంచ్‌లు గంట పద్మ, పల్లె ప్రతిమ, అల్లం పద్మ, బుర్ర పద్మలు అన్నారు. శనివారం ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయా గ్రామాల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో వేర్వేరుగా స్వచ్ఛత రన్ నిర్వహించారు. గ్రామంలోని ప్రతీ ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, అదేవిధంగా గ్రామీణ స్వచ్ఛ భారత్ మిషన్‌లో ప్రతి ఒక్కరూ సంపూర్ణంగా మరుగుదొడ్లను వాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

## పశువులకు ఉచిత వైద్య శిబిరం

**- ప్రారంభించిన పెద్దపల్లి మార్కెట్ కమిటి చైర్మన్ శంకర్ నాయక్**

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని శానగొండ గ్రామంలో పెద్ద పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి ఆధ్వర్యంలో శని వారం పశువులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరాన్ని పెద్దపల్లి మార్కెట్ కమిటి చైర్మన్ శంకర్ నాయక్ ప్రారంభించారు. గ్రామంలో ఉన్న దాదాపు 44 మంది రైతులకు సంబంధించిన 392 పశువులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ పృథ్వీరాజ్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు బోడకుంట నరేష్, మాటూరి దుర్గయ్య, పశు వైద్యాధికారి డాక్టర్ కుమార్, స్వామి, గ్రామ సర్పంచ్ గుంటి సునీత శ్రీనివాస్, ఎంపిటిసి జీల తిరుపతి, వైద్య సిబ్బంది, గోపాలమిత్ర సభ్యులు కొండ్ర ఓదెలు, రైతులు పాల్గొన్నారు.




## మిషన్ సాహసి కార్యక్రమం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త




అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో స్థానిక కటుకం సంగయ్య పంక్షన్ హాల్‌లో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి, మిషన్ సాహసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థినీల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా గత వారం రోజుల నుండి పలు కళాశాలల్లో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి మహిళలందరికీ ఆదర్శమని, ఆడదంటే అబల కాదు సబలని నిరూపించిన మహిళా లక్ష్మీబాయి అన్నారు. 1857లో భారతదేశంలోని ఇతర రాజ్యాలతో కలిసి బ్రిటిష్ పరిపాలనకు మొదటి భారత స్వాతంత్య్ర సంగ్రామానికి నాయకత్వం వహించి పోరాటం చేశారని, భారతదేశం జోన్ ఆఫ్ ఆర్క్ లాగా ఆమె దేశ చరిత్రలో ఒక గొప్ప వ్యక్తిగా నిలిచిపోయిందన్నారు. ఈ కార ్యక్రమంలో అతిథులు బట్టు హరికృష్ణ, ఇందిరా, భావన, సాయి, నవీన్, సునీల్, రాహుల్, ప్రణయ్, సంజీవ్, పవన్, శ్రవణ్, తరుణ్, విహార్ తదితరులు పాల్గొన్నారు.

## మడకలో ఘనంగా ఇందిరా గాంధీ 105వ జయంతి వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని మడక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 105 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందిరా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులు అర్పించి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గోసిక రాజేశం మాట్లాడుతూ... మాజీ ఎమ్మెల్యే విజయ రమణరావు, మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి ఆదేశాలతో స్వర్గీయ ఇందిరా గాంధీ 105వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత దేశ తొలి మహిళా ప్రధానిగా దేశంలో ఉన్న పెద్దల బ్యాంకులను జాతికి అంకితం చేసి పేదల వరం చేశారని, దేశంలో హరిత విప్లవం తీసుకొచ్చి ఆకలి చావుల నిర్మూలనకు బహుళార్థ సాధక సాగునీటి ప్రాజెక్టు నిర్మించి దేశానికి రైతన్న వెన్నుముకగా తీర్చిదిద్దారని పేదరిక నిర్మూలనకు ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నోముల మాధవ రెడ్డి, గుర్రపు రాజిరెడ్డి, మేకల సదయ్య, శంకరయ్య, గోశిక రవి, రాజయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ నగర్‌లో స్వచ్ఛత ర్యాలీ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

ప్రపంచ మరుగు దొడ్డి దినోత్సవం సందర్భంగా మహాత్మనగర్ గ్రామంలోని స్థానిక మహాత్మ గాంధీ విగ్రహం నుంచి గీతా షాప్ వరకు ఎంపిపి కేతిరెడ్డి వనిత, సర్పంచ్ జక్కని శ్రీవాణి ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మల, మూత్ర విసర్జనను నిషేదించాలని, ఆరుబయటకు ఎవరు వెళ్ళొద్దని సూచించారు. మరుగుదొడ్డి వినియోగించాలని సూచించారు. అనంతరం రూ. 27 వేల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. తర్వాత అంగన్‌వాడీ సెంటర్ మరమ్మత్తు పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మడుపు శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు ఎర్రం సాగర్, గూడ తిరుపతి, నాయకులు అడిచర్ల సత్యనారాయణ, ఎంపిడివో రవీందర్ రెడ్డి, ఎంపివో కిరణ్ కుమార్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయ ప్రతిష్ట వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

<u>చొప్పదండి ప్రభాతవార్త:</u>

చొప్పదండి పట్టణంలో నూతనంగా నిర్మించిన జ్ఞాన సరస్వతి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన వాల్‌పోస్టర్‌ను చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ ఆవిష్కరించారు. ఈ మేరకు గంగాధర మండల పరిధిలోని బూర్గుపల్లి లోతన నివాసంలో ఆలయ కమిటి ఆద్వర్యంలో ముద్రించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. చొప్పదండి పట్టణంలో డిసెంబర్ 6 నుండి 9వరకు జ్ఞాన సరస్వతి ఆలయ ప్రతిష్టాపన మహోత్సవాలు నిర్వహిస్తున్నారని భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గోనాలని సూచించారు. ఆద్యాత్మిక చింతన కలిగి ఉండే సకలం మంచి జరుగుతుందని అన్నారు. నగర సంకీర్తన నుండి డిసెంబర్ 9 న నిర్వహించే ప్రతిష్టాపన మహోత్సవం వరకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గోనాలని



సూచించారు. ఈకార్యక్రమంలో ఆలయ నిర్వహణ కమిటి సభ్యులు సింహచలం జగన్ మోహన్ స్వామి, పుల్యాల లక్ష్మారెడ్డి, గుర్రం ఆనందరెడ్డి, తిప్పర్తి శ్రీనివాస్, కునమల్ల దేవానంద్, నాగోతువినోద్‌కుమార్, తమ్మడి కనకరాజు, కుర్మచలం రత్నాకర్, మెులుమురి రమేష్, తదితరులు పాల్గోన్నారు. అనంతరం శాసన సభ్యులు సుంకె రవిశంకర్ దీవేన దంపతులకు ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానం పలికారు. డిసెంబర్ 8న 108 యజ్ఞాలతో దంపతులకు హోమం జ్ఞాన సరస్వతి ఆలయ ప్రతి ష్టాపన మహోత్సవం సందర్బంగా డిసెంబర్ 8న 108 యజ్ఞాలతో హోమాన్ని నిర్వ హిస్తున్నారు. సరస్వతి లక్ష్మి హోమాన్ని వేద పండితుల మంత్రో చ్చారణ మద్య నిర్వ హిస్తున్నారు. ఈ హోమంలో పాల్గోనే దంపతులు 3116 రూపాయలను ఆలయ కమిటి నిర్వ హకులకు చెల్లించి టికెటును పొందాలని నిర్వ హకులు తెలిపారు. ఈ హోమంలో పాల్గోన్న దంపతులకు అన్ని విధాలుగా శుభం కలుగుతుందని అన్నారు.

## నారాయణపూర్ రిజర్వాయర్ భూనిర్వాసితులకు న్యాయం చేస్తాం

**-నియోజక వర్గంలో పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి**
**-చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్**

<u>ప్రభాతవార్త,గంగాధర.</u>

గంగాధర మండలం నారాయణపూర్ భూనిర్వసితులకు న్యాయం చేస్తామని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం బూర్గుపల్లిలోని తన క్యాంపు కార్యా లయంలో శనివారం ఇరుగేషన్ అధికారులతో నియోజక వర్గస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. వర్షాల కారణంగా నారాయణపర్, ఎల్లమ్మ చెరువుల కట్ట తెగిపోవడంతో యాసం గిలో వ్యవసాయానికి నీరు అవదించ డానికి కట్ట మరమత్తులు చేప ట్టాలని అన్నారు. చెరువులు ఎడారిగా మారుతున్నందున త్రాగు, సాగు నీటికి ఇబ్బంది లేకుండా తగిన ప్రణాళిక సిద్దం చేయాలని అన్నారు. ఎల్లంపెల్లి ప్యాకేజి 1.3 పెండింగ్ పనులు, కొడి మ్యాల మండలం పోతారం రిజ ర్వాయర్ ఎల్ఆర్ ,ఎస్ఎల్ఆర్ బ్రిడ్జి పనులు డి1.డి2 కెనాల్ పనులు పూర్తి చేయాలని అన్నారు.,రామడుగు మండలం మోతె ప్రాజెక్టు క్రింద ఏర్పాటు చేసిన తూము భారీ



వర్షాలకు కొట్టుకు పోయినందున తిరిగి ఏర్పాటుకు బాధ్యత తీసుకోవాలని అన్నారు. మల్యాల మండలంలో వరదకాలువకు భూములు ఎత్తులో ఉండడం వలన లిఫ్టుల కోసం ప్రాతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని అన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

<u>సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :</u>

సిరిసిల్ల పట్టణంలోని గాంధీ చౌక్‌లో మాజి ప్రధాని ఇందిరా గాంధి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం జిల్లా కాంగ్రెస్



పార్టీ అధ్యక్షుడు నాగుల సత్యనారయణ మాజి ప్రధాని ఇందిరా గాంధి 105వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ భారతదేశానికి మొదటి మహిళ ప్రధానిగా మూడు పర్యాయాలు ప్రధానిగా సేవలు అందించిన నాయకురాలు అని అన్నారు. బడుగు, బలహిన వర్గాల మైనార్టిలకు మహిళలకు ఎన్నో సంస్కరణలు తెచ్చి పేదలకు అందుబాటులో బ్యాంకులను తీసుకవచ్చి ఘనత ఇందిరా గాంధి అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, అకునూరి బాల్‌రాజ్, కాముని వనిత, నాలక సత్యం, మల్లేశం, రాజు, శ్రీనివాస్, దత్తు, రాములు, సతీష్, భాను, అంజనేయిలు, ఫిరోజ్ ఖన్ తదితరులు పాల్గొన్నారు.

**-పెద్దూర్‌లో ఇందిరా గాంధి జయంతి వేడుకలు**

మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ బస్టాండ్‌లో ఇందిరాగాంధి జయంతి వేడులకను బ్లాక్ అధ్యక్షుడు సూర దేవరాజ్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర దేవరాజ్ మాట్లాడుతూ బడుగ బలహిన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన నాయకురాలు అని అన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించారు. దేశం అభివృద్ధి పథంలో ముందుకు పోవడానికి ఎన్నో సంస్కరణలు రుపోందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో మంగ కిరణ్, బాలకిష్టయ్య, వెంకటేశం, శ్రీనివాస్, దేవయ్య, దేవేందర్, అరుణ్, బాలరాజు, యాదయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

<u>గొల్లపల్లి,ప్రభాతవార్త :</u>

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ ఏకైక మహిళా ప్రధానమంత్రి, గరిబ్ హటావో నినాదంతో ముందుకెళ్లిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు, గొల్లపల్లి గ్రామ సర్పంచ్ ముస్కు నిశాంత్‌రెడ్డి, సర్పంచ్‌లు చిర్ర గంగాధర్, సరసాని తిరుపతిరెడ్డి, రేవల్ల సత్యనారాయణగౌడ్, పూరంశెట్టి వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీమా సంతోష్, రావల్లి గంగన్న, పురపాటి రాజురెడ్డి, చిర్ర దిలీప్, గడ్డం తిరుపతి రెడ్డి, నల్ల రాముకెడ్డి, చెవులమద్ది గంగాధర్, రమేష్, జేరిపోతుల కొమురయ్య, సిరికొండ భూమారెడ్డి, ఎంపిటిసి సభ్యులు లంబ లక్ష్మణ్, ఉపసర్పంచ్‌లు వెంకటేష్‌గౌడ్,



వీర్నాల రాజేశ్, యూత్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఒరగంటి తిరుపతి, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు నేరళ్ల మహేష్, నల్ల విక్రమ్‌రెడ్డి, మారం కుమార్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు పవన్, జేరిపోతుల రాజేష్, ఆవుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం

<u>ఓదెల, ప్రభాత వార్త:</u>

ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామంలో సర్పంచ్ అంబాల సంధ్యారాణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంధ్యారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ... గ్రామంలో స్వచ్ఛ రున్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి మరుగుదొడ్లు నిర్మించుకుని ఉపయోగించుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొద్దిరెడ్డి రాజిరెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ పంచాయితీ సెక్రటరీ, అంగన్‌వాడీ టీచర్, ఏఎన్ఎం, విజయ లక్ష్మి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవంపై అవగాహన

<u>చొప్పదండి ప్రభాతవార్త:</u>



మండలపరిదిలోని రాగంపేట లో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవంను పురస్కరించుకుని గ్రామ పంచాయితి, జడ్పీహెచ్ఎస్ ప్రైమరీ స్కూల్‌లో ప్రతిజ్ఞ, ర్యాలీ, రన్, మరుగుదొడ్ల గురించి అవగాహన కార్యక్రమాలను సర్పంచ్ మామిడి లత రాజేశం ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి లత రాజేశం, వార్డు సభ్యులుగసికంటి సోనియ కుమార్, గోపు రమ జితేందర్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్, అంగన్‌వాడి టీచర్ సరోజన, విఒఏ విజయ, లత, అస్మా, ఎఫ్ఎ ఉమాదేవి, ఆశ కార్యకర్తలు శారద, లలిత, స్నేహ, దీకొండ రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గోని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇంధిరాగాంధీ జయంతి వేడుకలు

<u>వెల్గటూర్,ప్రభాతవార్త :</u>



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఎన్నికై దేశానికి ఎనలేని సేవలందించారని, దేశవ్యాప్తంగా ఇల్లులేని వారికి ఇళ్ల స్థలాలు, పక్క ఇల్లు నిర్మించి, భూమిలేని వారికి భూములు పంచి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిలో నిలిచిపోయిందని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మెరుగు మురళిగౌడ్, సందీప్‌రెడ్డి, గంద్ర శ్రీకాంత్‌రావు, పుదరి రమేష్, గొల్ల తిరుపతి, బందెల ఉదయ్, పోలోజు శ్రీనివాస్, మెరుగు నరేష్, వెంకటస్వామి, కుమారస్వామి, గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్, బోరాకుంట రాజయ్య, బిడారి భూమయ్య, దవుల శశి, మల్లేషం, సుమన్, గుమ్ముల అజయ్, లక్ష్మి నారాయణ, జూపాక ప్రవీణ్, నరేష్, రవి, గంగయ్య, దుర్గయ్య, రాకేష్, సాయి, రాజేంధర్, మహేష్‌పాల్గొన్నారు.

## రైతు సహకార సంఘం అధ్యక్షులుగా చంద్రయ్య

<u>చందుర్తి, ప్రభాతవార్త :</u>

చందుర్తి మండలం బండపల్లి గ్రామ శ్రీలక్ష్మీ వెంకటేశ్వర పరస్పర రైతు సహకార సంఘం సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కట్కం చంద్రయ్య ఎన్నికయ్యారు. గ్రామంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా ఏనుగుల లచ్చిరెడ్డి, మహమ్మద్ అజీమ్, పెద్ద మ్యాకల హన్మయ్య, ప్రధాన కార్యదర్శిగా కటకం మల్లేశం, కార్యదర్శులుగా ముస్కు మల్లారెడ్డి, మస్కట్ రాజయ్య, న్యాత దినకర్, కోశాధికారిగా తాడిశెట్టి తిరుపతిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా నారాయణరెడ్డి, గడ్డం రాజిరెడ్డి, మామిడి రాములు, నక్క సురేష్, కోరె మల్లేశం, మ్యాకల మహిపాల్, పెంజర్ల మహేష్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు న్యాత జార్జి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, కాసారపు గంగాధర్‌గౌడ్, రైతులు పాల్గొన్నారు.

# కొనుగోలు ఇబ్బంది లేకుండా చూడాలి

**- జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలుకు ఇబ్బంది కల్గకుండా చూడాలని జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. శనివారం జిల్లా పరిషత్ కార్యాలయంలో చైర్‌పర్సన్ అధ్యక్షతన జిల్లా స్థాయి సంఘం సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. గన్ని బ్యాగులు, హమాలి కొరత, ట్రాన్స్ పోర్ట్ సమస్య లేకుండా ఎప్పటికపుడు సంబంధిత అధికారులు పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ త్వరిగతిన జరిగేల చర్యలు తీసుకోవాలని మిల్లుల యజమానులకు అదేశించాలని అధికారులకు తెలిపారు. సిరిసిల్ల జిల్లా అభివృద్ధికి సంక్షేమ కార్యక్రమాలులో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజలను చైతన్యవంతం చేయడమే కాకుండా ప్రతి గడపకు ప్రభుత్వ పథక పలాలు అందేలా అధికారులు స్థానిక ప్రజాప్రతి నిధుల భాగస్వామ్యంతో కృషి చేయాలన్నారు. జిల్లాలో పాడి అభివృద్ధికి విశేష అవకాశాలు ఉన్న దృష్య పాడి గేదెల యూనిట్లను అర్హులకు మంజూరు చేయాలన్నారు. మిషన్ భగీరథ అధికారులు ప్రతి అదివారం తమ మండలంలో అన్ని గ్రామాలు తిరిగేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అన్నారు.

**పంట మారినపడి పై దృష్టి సారిద్దాం :** వ్యవసాయ సాంప్రదాయ పద్ధతుల నుంచి బయటపడుతూ పంట మార్పిడిపై దృష్టి సారించి వ్యవసాయ అనుబంధ రంగాలు పుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపనకు చేయాలని అన్నారు. మిని పుడ్




ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రభుత్వాలు పెద్ద ఎత్తున రాయితీలు అందిస్తున్నందున అవకాశాలు అందిపుచ్చుకోవాలని అన్నారు. దళిత బందు పథకం ద్వారా దళితు జీవితాల్లో అభివృద్ధి వెలుగులు నింపేలా భారి ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. ఈ సమావేశంలో వేములవాడ ఎమ్మెల్యే చెన్నమేని రమేష్ బాబు, వైస్ చైర్మన్ సిద్దం వేణు, జడ్పీటిసి కత్తెరపాక ఉమ, గట్ట మీనయ్య, నాగం కుమార్, మ్యాకల రవి, చీటి లక్ష్మణ్, విజయ, లక్ష్మణ్, వాణి, అహ్మద్, సీఈవో గౌతం రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే రాకకోసం నాలుగు గంటల వాయిద:** జిల్ల పరిషత్ స్టాడింగ్ కమిటి సమావేశాలకు వేములవాడ ఎమ్మెల్యే రమేష్ బాబు నాలుగు గంటలు సమయం వరకు రాకపోవడంతో సమావేశం వాయిద వేశారు. నాలుగు గంటల అనంతరం సమావేశం నిర్వహించడం జడ్పీ చైర్‌పర్సన్ సమవేశం నిలుపడంపై చర్చ ప్రజాప్రతి నిధులు చేసుకుంటున్నారు.

# మన ఊరు మన బడి పనులను పరిశీలన



**ప్రభాతవార్త, గంగాధర:** గంగాధర మండలం కురిక్యాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను తెలంగాణా విద్యప్రిన్సిపాల్ సెక్రటరీ వాకాటి కరుణ శనివారం పరిశీలించారు. పాఠశాలలోని మౌళిక వసతులను పరిశీలించారు. విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేచినేణి నవీన్‌రావు, జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్, జెడ్‌పి సిఇవో ప్రియాంక, ఎంపివో జనార్ధన్‌రావు, ఎంపిడివో బాస్కర్‌రావు, ఎఇవో శ్రీనివాస్, డిఇ లచ్చయ్య, ఎఇ రమేష్, పాఠశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డిపాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి : డీఎల్పీఓ శ్రీనివాస్



**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :** గ్రామంలో ఎవరూ కూడా బహిరంగ మల విసర్జన చేయకుండా అవగాహన కల్పిస్తూ...పరిసరాల పరిశుభ్రత పాటించాలని డిఎల్‌పిఒ శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని వెల్లుల్ల, ఆత్మనగర్ గ్రామాల్లో ప్రపంచ టాయిలెట్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్లుల్లలో డిఎల్పీఒ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు మరుగుదొడ్లు ఉపయోగించేలా అవగాహన కల్పించాలని, చేతులు పరిశుభ్రంగా కడగాలని, ప్రతి ఇంటికి గ్రామ పంచాయితీ నుండి వచ్చే ట్రాక్టర్‌లో చెత్త వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ భీమేష్‌రెడ్డి, ఎంపిఒ మహేశ్వర్‌రెడ్డి, ఎపిఒ తిరుపతిరావు, సర్పంచ్‌లు గూడూరి రజిని తిరుపతి, జరుపుల శ్రీనివాస్, ఉపసర్పంచ్ చిలివేరి విజయ్, లింగారెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలో గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో గత వారం రోజులుగా జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ డా. గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో 55వ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. శనివారం జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో విద్యార్థిని, విద్యార్థులతో రంగోలి పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రతిరోజు గ్రంథాలయాన్ని సందర్శించి అందులో ఉన్న విలువైన పుస్తకాలు చదివి జ్ఞానాన్ని సంపాధించుకోవాలని కొనియాడారు. అదే విధంగా సెల్‌ఫోన్లకు దూరంగా ఉండి మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎ. సరిత, టీచర్స్ జమున, రాణి, తరంగిణి, సరోజన, చందన, అనిత, పద్మ, విద్యారాణి, విజయలక్ష్మి, గ్రంథాలయ సిబ్బంది పాఠకులు తదితరులు పాల్గొన్నారు.



వార్త కథనానికి స్పందన

# విద్యార్థులకు తీరనున్న చన్నీటి కష్టాలు

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** వేడినీళ్లు వచ్చేలా చర్య చూపండి అని వార్త కథనంలో అక్టోబర్ 18వ తేదీన ప్రచురించిన వార్తకు హాస్టల్ విద్యార్థినుల కష్టాలు తెలుసుకొని స్పందించిన చిట్నేని ఆగమ్మ నర్సింగారావు ట్రస్టు అధ్యక్షులు చిట్నేని మాధవి, వెంకటేశ్వర రావులు స్పందించి సుమారు లక్ష రూపాయల ఖర్చుతో ఎనిమిది గీజర్లను ఫిట్ చేయిస్తున్నారు. దీంతో నామాపూర్ మోడల్ స్కూల్ హాస్టల్ విద్యార్థినులకు చలికాలంలో చన్నీటి కష్టాలు తీరనున్నాయి. ఈ సందర్భంగా ట్రస్టు వారికి, వార్త దినపత్రిక యాజమాన్యానికి మోడల్ స్కూల్ చైర్మన్ కదిరె శంకర్‌గౌడ్‌తో పాటు హాస్టల్ విద్యార్థినులు ధన్యవాదాలు తెలిపారు.



# భూగర్భ జలాలు.. పుష్కలం

**మొదటి పేజీ తరువాయి...**

వ్యవసాయ బావులు, బోరు బావుల పై ఆదారపడి సాగు చేసే రైతులకు వరంగా మారాయి. మండలానికి ముఖ్య జలవనరైనా నిమ్మపల్లి మూలవాగు ప్రాజెక్ట్‌లో సైతం నీటి సామర్థ్యం పూర్తి స్థాయిలో ఉన్నాయి. అదేవిధంగా మిని ప్రాజెక్ట్ అయినా కొలనూర్ చెరువులో కూడా ఆశించినంతగా నీటి మట్టం ఉంది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం 9వ ప్యాకేజ్‌లో భాగంగా మల్కపేటలో 3.5 టీఎంసీల ప్రాజెక్ట్ పూర్తి అయినప్పటికి నీరు లేకున్నా, మండలంలో మాత్రం భూగర్భ జలాలు పుష్కలంగా ఉన్నాయి. మండలంలో 28 గ్రామాలుండగా, అన్ని గ్రామాల్లోని చెరువులు, కుంటలు నీటి మట్టం పెరిగినాయి. దీంతో యాసంగి సాగుకు రైతులు సన్నద్ధం



అవుతున్నారు. సాగుకు నీరు సంవృద్ధిగా ఉండడంతో వరి పంట సాగుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ యాసంగిలో మండలంలో 18 వేల ఎకరాల్లో పంట సాగు చేయనున్నట్లు వ్యవసాయాధికారులు అంచనా వేశారు. అంతేకుండా వరి పంటతో పాటు ఆరుతడి పంటల సాగు పై కూడా రైతులు దృష్టి సారించినట్లు అధికారులు చెబుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో సైతం వరి పంట దిగుబడులు ఆశించినంతగా ఎక్కువగా రావడంతో రైతులు ఆనందంలో ఉన్నారు. రైతులు వరి ధాన్యంను తీసుకవస్తే, ధాన్యం కేంద్రాలు పూర్తిగా నిండిపోవడంతో, స్థలం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ యాసంగిలో సైతం వరి పంట దిగుబడులు ఆధికంగా వస్తాయని అంచనాలో అధికారులు, రైతులు ఉన్నారు. ఏది ఏమైనా భూగర్భ జలాలు పెరగడంతో సాగు నీటి కోసం రైతులు పడే కష్టాలు తొలిగిపోయాయని పలువురు రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# కష్టంతో కాకుండా ఇష్టంతో చదువాలి

**- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:** కష్టంతో కాకుండా ఇష్టంతో చదువాలని జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే విద్యార్థులకు సూచించారు. శనివారం వికాస్ డిగ్రీ కాలేజి విద్యార్థు ప్రెషర్ డే వేడుకలు పద్మనాయక మండపంలో నిర్వహించారు. ముఖ్య అథిగా జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే హాజరయ్యారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు, గురువుల మంచి పేరు తీసుకరావలని అన్నారు. అనంతరం విద్యార్థుల నృత్యాలును అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం దిడ్డి శ్రీనివాస్, గుగ్గిళ జగన్ గౌడ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## కేసీఆర్ సై అని కనుసైగా చేస్తే తెలంగాణలో బిజెపి నాయకులు ఒక్కరు ఉండరు

**-- ఎంపి అరవింద్ ఇంకోసారి నోరు జారితే నాలుక కోస్తాం**

**-- ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

తెలంగాణ సిఎం కేసీఆర్ కోసం ఓపిక పడుతున్నామని, కేసీఆర్ సై అని కనుసైగా చేస్తే తెలంగాణలో బిజెపి నాయకులు ఒక్కరు ఉండరని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్‌లో శనివారం జమ్మికుంట మండలంలోని గ్రామాల నుండి వచ్చిన ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... సిఎం కేసీఆర్ పైన గాని ఎమ్మెల్సీ కవిత పైన గాని ఏ ఇతర టిఆర్ఎస్ పార్టీ నాయకులపై ఎంపి ధర్మపురి అరవింద్ అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉరుకునేది లేదని, నాలుక కోస్తామని హెచ్చరించారు. పేద, బడుగు బలహీన వర్గాల కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని సిఎం కేసీఆర్ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లో నాలుగు పర్యాయాలు సిఎంగా పనిచేశారని, రెండు పర్యాయాలు ప్రధానమంత్రిగా పనిచేస్తున్నారని, ఆయన సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఉచిత కరెంటు కానీ రైతుబంధు రైతు భీమా, దళిత బంధు ఆసరా, ఫించన్లు అనేక రకాలైన సంక్షేమ పథకాలు బిజెపి పరిపాలించే రాష్ట్రాలలో ఎందుకు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, కేడిసిసిబి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, టిఆర్ఎస్ నాయకులు పొల్నేని సత్యనారాయణ రావు, మనోహర్ రావు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ కళారత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభును ఘనంగా సన్మానించిన ప్రోగ్రెసివ్ పేరెంట్స్ లీగ్ రాష్ట్ర కమిటీ

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ (ప్రభు)కు బహుజన సాహిత్య అకాడమీ వారు ఈనెల 31న ఢిల్లీలో జరిగిన సమావేశంలో సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా జాతీయ కళారత్న అవార్డు అందుకున్న సందర్భంగా అంబాల ప్రభాకర్ (ప్రభు) ను శనివారం ప్రొగ్రెసివ్ పేరెంట్స్ లీగ్ రాష్ట్ర కమిటి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత 20 సంవత్సరాలుగా సమాజ సేవలో ముందుంటూ ఒక జర్నలిస్ట్‌గా, ఆర్టిస్ట్‌గా, డప్పు వాయిద్య కళాకారునిగా, అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తూ పేద ప్రజలకు నిరంతరం సేవ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ తన కంటూ ఒక ముద్రను వేసుకున్నాడని, ఎంతో మంది పేద విద్యార్థులు గురుకుల పాఠశాలలో చదువుకునేందుకు సీట్లు ఇప్పిచ్చాడని అన్నారు. అంబాల ప్రభు అంటే గర్వం కాదని, గౌరవం అనే విధంగా అన్ని వర్గాల ప్రజలతో మమేకమై ఉంటాడని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు వారిసాయం ఎల్లవేళలా అవసరమని, రానున్న రోజుల్లో మరెన్నో అవార్డులు రావాలని, నామినేటేడ్ పోస్టులలో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ పేరెంట్స్ లీగ్ (టిపిఎల్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గడప రాజు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ దార మధు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కల్లపల్లి సతీష్, రావపల్లి శ్రీనివాస్, జమ్మికుంట గురుకుల పాఠశాలల పేరెంట్స్ కమిటి అధ్యక్షులు, దూడపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ శిక్షణ పొందుతున్న యువతులకు చేయూత

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణ, పరిసర గ్రామాల నుండి పట్టణ డిగ్రీ కళాశాల మైదానంలో ప్రతి దినం కానిస్టేబుల్ ఉద్యోగం శిక్షణ తీసుకుంటున్న యువతులకు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దూడపాక శ్రీనివాస్ వారికి టీ షర్టులు, అల్పాహారం, పండ్లు, ప్రాక్టీస్‌కి అవసరమైన షాట్ పుట్, స్కిప్పింగ్ రోప్పు, హర్డ్సు, రన్నింగ్ కోన్స్ సమకూర్చి చేయూతనందిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హజరైన మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, పట్టణ సిఐ రాంచందర్ రావు, రూరల్ సిఐ సురేష్, వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య చేతుల మీదుగా అభ్యర్థులకు అందించారు. ఉద్యోగ సాధనలో వారు తమ వంతు సహయ సహకారాలు అన్ని వేళలా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ అథ్లెట్ ప్రభు, కౌన్సిలర్ దిడ్డి రాము, ఎక్స్ మార్కెట్ డైరెక్టర్లు రమేష్, సలీం, నాయకులు కసుబోజుల వెంకన్న, ఫౌండేషన్ సెక్రటరీ భాను, సభ్యులు అంకుషా, రజినికర్, స్టీఫెన్ కోచ్ అశోక్ పాల్గొన్నారు. ఈ ఒక్క రోజు పురుష అభ్యర్థులకు కూడా అల్పాహారం అందించారు. ఇంకా ఎవరైనా అల్పాహారం అందించే దాతలు ముందుకొస్తే ప్రతి రోజు స్త్రీలతో పాటు పురుషులకు, అల్పాహారం అందిస్తామని ఫౌండేషన్ అధ్యక్షులు తెలిపారు. దాతలు 9849243500 వివరాలు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఆదిత్య హస్పటల్ యాజ మాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## నేడే జమ్మికుంటలో సంజీవని మల్టీ స్పెషాలిటీ హస్పటల్ ప్రారంభోత్సవం

**-- మంత్రి గంగుల కమలాకర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

**-- పేదలకు అందుబాటులో వైద్య సేవలు**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట పట్టణంలో వరంగల్ - కరీంనగర్ పట్టణాలకు దీటుగా సకల హంగులతో అత్యాధునిక టెక్నాలజీతో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి నేడు సంజీవని మల్టీ హస్పటల్ ప్రారంభం కానుంది. ముఖ్య అతిథిగా బిసి, సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ చేతుల మీదుగా సంజీవని మల్టీ స్పెషాలిటీ హస్పటల్ ప్రారంభోత్సవం చేయనున్నారు. కరీంనగర్, వరంగల్, హన్మకొండ పట్టణాలకు దీటుగా అతి తక్కువ ఖర్చుతో అన్ని రకాల సదుపాయాలతో పేద ప్రజలకు అందగా సంజీవని మల్టీ స్పెషాలిటీ హస్పటల్ సేవలు అందుబాటులోకి తెస్తున్నామని ఆసుపత్రి యజమాన్యం తెలిపారు. కరీంనగర్, వరంగల్ పట్టణాలకు దీటుగా జమ్మికుంట పరిసార ప్రాంత ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు, అంబులెన్స్ సౌకర్యం అనుభవజ్ఞులైన డాక్టర్ల చేత డాక్టర్లే యజమానులుగా పేద ప్రజలకు సేవలు చేయడానికి సర్వాంగ సుందరంగా తయారైనటువంటి సంజీవని హస్పటల్ నేటి నుండి ప్రజలకు అందుబాటులోకి వస్తుందని వారు తెలిపారు. సేవే లక్ష్యంగా డాక్టర్ల పనితీరు ఉంటుందని పేషంట్లకు నాణ్యమైన వైద్యం అందించడమే మా హస్పటల్ ప్రత్యేకత అని వారు ఈ సందర్భంగా తెలిపారు. మావద్ద అనుభవం గల డాక్టర్లు ఉండడం చేత పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తామని హస్పటల్ యజమాన్యం తెలిపారు.









## ఇసుక రవాణాపై కొరడా ఝులిపించిన విజిలెన్స్ అధికారులు

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మండలంలోని మానేరు వాగు నుండి నిత్యం వందలాది లారీలల్లో ఇసుక రవాణా చేస్తుండగా శుక్రవారం రాత్రికి రాత్రి పక్కా



సమాచారం మేరకు విజిలెన్స్ ఎస్పి ఆదేశాల మేరకు విజిలెన్స్ సిఐ అమృత రెడ్డి ఆధ్వర్యంలో ఇసుక లారీలపై దాడులు చేసి 8 లారీలను పట్టుకున్నారు. నిత్యం వందలాది లారీలల్లో సామర్థ్యానికి మించి ఇసుక రవాణాను చేస్తుండడంపై స్థానికంగా పలు విమర్శలు వెల్లువెత్తుతాయి. లారీలల్లో సామర్థ్యానికి మించి పది నుండి 15 టన్నుల వరకు అధిక మొత్తంలో ఇసుక రవాణా చేస్తుండడంపై విజిలెన్స్ అధికారులు కాపు కాసి పట్టుకునే క్రమంలో లారీ డ్రైవర్లు లారీలను రోడ్డుపై వదిలేసి పరుగులు పెట్టారు. పర్మిట్‌కు మించి ఇసుక రవాణా చేస్తుండడం ద్వారా ప్రభుత్వానికి తీవ్రస్థాయిలో నష్టం వాటిల్లుతుందని మద్యం మత్తులో లారీ డ్రైవర్లు అధిక వేగంతో ప్రయాణించడం ద్వారా ప్రమాదాలు జరిగే అస్కారం ఉంటుందని పలువురు మండిపడుతున్నారు. ఈ దాడులలో విజిలెన్స్ సిఐ వరుణ్ కుమార్, మైనింగ్ ఏజి వెంకట్ రెడ్డి, విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## నుస్తులాపూర్ లో సామూహిక సత్యనారాయణ వ్రతం

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

మండలంలోని నుస్తులాపూర్‌లో సర్పంచ్ రావుల రమేష్ ఆధ్వర్యంలో శనివారం సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. స్థానిక భవాని శంకర ఆంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వేద పండితుల ఆధ్వర్యంలో వ్రతం నిర్వహించారు. నుస్తులాపూర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా జంటలు హాజరై సామూహిక సత్య నారాయణ వ్రతంలో పాల్గొన్నాయి. అనంతరం ఆలయం వద్ద అన్నదానం చేశారు. కార్తీక మాసంలో ఈ సత్యనారాయణ వ్రతం జరుపుకోవడం గ్రామప్రజలు అదృష్టంగా భావిస్తున్నామని సర్పంచ్ రావుల రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో భవాని శంకర ఆలయ కమిటీ చైర్మన్ నూనె సురేష్, ఎంపిటిసి కొత్త తిరుపతి రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 20వ వార్డులో పైపులైన్ పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో ప్రజలకు నీటి సౌకర్యం కోసం 3లక్షల రూపాయల నిధులతో 3 గల్లిలల్లో పైపులైన్ పనులు మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. అదే విధంగా ప్రపంచ టాయిలెట్స్ డే సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని కరెంటు ఆఫీస్ వద్ద గల సులభ్ కాంప్లెక్స్ చుట్టూ మొక్కలు నాటి సులభ్ కాంప్లెక్స్ శుభ్రపరుస్తున్న కార్మికులను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... పట్టణంలో నిర్మించిన ఐదు సులభ్ కాంప్లెక్స్‌లను ప్రజలు ఉపయోగించుకోవాలని, బహిరంగ మల విసర్జన చేయకూడదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు దేశిని రాధ సదానందం, దయ్యాల శ్రీనివాస్, పాతకాల రమేష్, భోగం వెంకటేష్, వార్డు అధ్యక్షులు గట్టు శ్రీనివాస్, రాజేశం, వెంకట నర్సయ్య పాల్గొన్నారు.



# నివేశన స్థలం ఉన్నవారికి ప్రభుత్వం రూ.5 లక్షలు ఇవ్వాలి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు

### - ఇందిరమ్మ కాలనీలో పర్యటించిన సీపీఐ బృందం

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

నివేశన స్థలం ఉండి ఇండ్లు కట్టుకోలేని నిరుపేదలకు ప్రభుత్వం రూ.5 లక్షలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు ఆధ్వర్యంలో జిల్లా సీపీఐ బృందం మండలంలోని ఇందిరమ్మ కాలనీ(టెక్స్‌టైల్ పార్కు)లో పర్యట ించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేదలకు ఇండ్లు నిర్మించుకోవడానికి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ కాలనీలో నిరుపేదలకు హౌసింగ్ బోర్డు పర్యవేక్షణలో ఇండ్లు నిరి ్మంచుకోవడానికి లోన్ సౌకర ్యం కల్పిస్తూ, ఇండ్ల నిర్మాణం కొనసాగించాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అవకతవకలు జరిగాయని, పైగా హౌసింగ్ బోర్డును రద్దు చేసిందన్నారు. దీని మూలంగా నివేశన స్థలాలు, పట్టా ఉన్నప్పటికీ ఇండ్లు కట్టుకోవడానికి స్తోమత లేని నిరుపేదలు చాలామంది ఉన్నారని తెలిపారు. వీరందరూ కూడా డబుల్ బెడ్‌రూం ఇండ్లకు అర్హులు కాక, వీరికి ఉన్న నివేషణ స్థలంలో ఇండ్లు కట్టుకోలేక, కిరాయి ఇండ్లలో ఉంటూ అపసోపాలు పడుతున్నారన్నారు. నివేషన స్థలాలు ఉండి ఇండ్లు కట్టుకునే స్తోమత లేనివారు కొంతమంది ఉంటే, మరికొందరు పునాదుల వరకు, ఇంకొందరు లెంటల్ లెవల్స్ వరకు కట్టి, ఆర్థిక స్తోమత లేక మధ్యలోనే నిలిపివేశారని అన్నారు. ఇందిరమ్మ కాలనీ గ్రామంలో ఇంకా దాదాపు ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన 1500 మంది ఇండ్లు కట్టుకోలేని నిరుపేదలు ఉన్నారని వారందరికీ కూడా తక్షణమే ప్రభుత్వం ఇండ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. నివేషణ స్థలం ఉండి, ఇండ్లు నిర్మించుకోలేని నిరుపేదలు 21 నవంబర్ సోమవారం రోజున సీపీఐ ఆధ్వర్యంలో తంగళపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాకు రావాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నాకు వచ్చే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తమకు ప్రభుత్వం ఇచ్చిన పట్టా కాగితాన్ని జిరాక్స్ తీసుకొని ధర్నాలో పాల్గొనాల్సిందిగా సూచించారు. నిరుపేదలకు ఇండ్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వమే రూ.5 లక్షలు ఇచ్చేంతవరకు మా పోరాటం కొనసాగిసా ్తమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ప్రతినిధి బృందం జిల్లా నాయకులు పంతం రవి, మంత్రి చంద్రన్న, మంచికట్ల రమేష్, అజ్జ వేణు, సోమ నాగరాజు, రంజిత్, పాల్గొన్నారు.



# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

*వేములవాడ, ప్రభాతవార్త :*

వేములవాడ పట్టణంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్ నివాసంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో పేద ప్రజల అభ్యున ్నతికి ఎంతగానో కృషిచేశారని కొనియాడారు. ఇండియా అంటే ఇందిరా... ఇందిరా అంటే ఇండియా.. అనేలా పేరు తెచ్చుకున్న గొప్ప వ్యక్తి అన్నారు. ఉగ్రవాదుల తూటాలకు బలైపోయిన ఇందిరాగాంధీలేని లోటు తీరనిదని పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుందని ఆయన కొనియాడారు. గరీబీ హటావో అనే నినాదం తీసుకొచ్చి ఇళ్లను కట్టించినటువంటి వ్యక్తురాలు ఇందిరాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్, నాయకులు చిలుక రమేష్, ముడికె చంద్రశేఖర్, చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, పాత సత్యలక్ష్మి, తూం సంతోష్, సోయినేని కరుణాకర్, కనికరపు రాకేష్, నాగుల రాముగౌడ్, దుశెట్టి అరుణ్‌తేజాచారి, కూర దేవయ్య, వస్తాదు కృష్ణగౌడ్, అక్కనపెల్లి నరేష్, పల్లెపు రాజేందర్, ఖమ్మం గణేష్, ఎడపెల్లి అనిల్, ఎస్‌కె సాబీర్, గంటల ప్రకాష్, నాగుల మహేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరాగాంధీ 105వ జయంతి వేడుకలు

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీ విగ్రహ కూడలిలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 105వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లా బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎల్లా బాల్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో కూడు, గూడు అనే కార్యక్రమాన్ని తీసుకుని అనేక మంది పేద ప్రజలకు తినడానికి తిండి, ఉండడానికి ఇల్లు నిర్మించి పేదరిక నిర్మూలనలో పెద్ద పాత్ర పోషించిన ఘనత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీకే చెందుతుందన్నారు. వివిధ రూపాలలో వినూత్న కార్యక్రమాలు చేపట్టి ఇప్పటికీ దేశ ప్రజల గుండెల్లో నిలిచిన నాయకురాలు ఇందిరాగాంధీ అని కొనియాడారు. వారి ఆశయాలను సాధిస్తూ కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకెళుతునా ్నమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, జిల్లా కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఒరుగంటి తిరుపతి, ఆగుళ్ళ రాజేశం, వెలుముల రాంరెడ్డి, ముద్దం రాజు, యాగండ్ల మల్లేష్, దీటి నర్సింలు, కొండయ్య, మాదూరి కిషన్, తలారి నర ్సయ్య, తలారి నర్సింలు, ఉచ్చిడి బాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# సిబ్బందిని సన్మానించిన మున్సిపల్ చైర్‌పర్సన్

*వేములవాడ, ప్రభాతవార్త :*

ప్రపంచ టాయిలెట్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడ మున్సిపల్ సిబ్బందిని మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు శనివారం ఘనంగా సన్మానించారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్స్‌ను సందర్శించి పోలీస్ స్టేషన్ ఎదుట ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ కేర్ టేకర్ సునీల్ మిశ్ర, సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జి.అన్వేష్ మాట్లాడుతూ వేములవాడ మున్సిపల్ జాతీయ స్థాయిలో అవార్డు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పట్టణ ప్రజల సహకారంతో ఇది సాధ్యమైందని, ఇకముందు కూడా ప్రజల సహకారంతో వేములవాడను జాతీయ స్థాయిలో పారిశుధ్యంలో మొదటి స్థానంలో ఉంచాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ పట్టణం నిత్యం వేలాది మంది సందర్శకులు సందర్శిస్తున్న క్రమంలో పట్టణ ప్రజలకి, యాత్రీకులకు అందుబాటులో ఉండడానికి వివిధ ప్రాంతాలలో పబ్లిక్ టాయిలెట్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జాతర సమయంలో ప్రజల సౌకర్యార్థం షీ టాయిలెట్స్‌ని ఏర్పాటు చేయడం జరిగిందని, వేములవాడ పట్టణం ఓడిఎఫ్ ప్లస్‌గా ప్రకటించిన కారణంగా ప్రజలు టాయిలెట్స్‌ను ఉపయోగించి బహిరంగ మలమూత్ర విసర్జనను నిషేధించాలని తెలిపారు. వేములవాడ జాతీయ స్థాయిలో సాధించిన ఘనతను ఇక ముందు కూడా పట్టణ ప్రజల సహకారంతో ఉత్తమ మున్సిపాలిటీగా పేరు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ డి.కిరణ్, సిస్టం మేనేజర్ వంశీకృష్ణరావు, మున్సిపల్ సిబ్బంది, పబ్లిక్ టాయిలెట్స్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆరోగ్య జీవనానికి స్వచ్ఛతే భద్రత

### - వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య

*రుద్రంగి, ప్రభాతవార్త :*

ఆరోగ్య జీవనానికి స్వచ్ఛతనే భద్రతని ప్రతిఒక్కరూ పారిశుధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య అన్నారు. శనివారం



ప్రపంచ టాయిలెట్ దినోత్సవం సందర్భంగా మానాల గ్రామంలో పాఠశాల విద్యార్థులతో స్వచ్ఛత రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్లూరి మానస, వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య పాల్గొని పారిశుధ్యంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్యం అంటే కేవలం సౌచాలయం మాత్రమే కాదని రక్షిత మంచినీరు, కాలుష్య రహిత ఆవాసాలు, ఇలా అనేక అంశాలు పారిశుధ్యం పరిధిలోకి వస్తాయని పేర్కొన్నారు. పారిశుధ్య సంక్షోభాన్ని అధిగమించడానికి మరుగుదొడ్డి వాడకం, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలలో అవగాహన కల్పించడం కొరకు ఐక్యరాజ్య సమితి 2013 నుంచి నవంబర్ 19న అంతర్జాతీయ శౌచాలయ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బాబు, ప్యాక్స్ వైస్ చైర్మన్ అంబర్‌సింగ్, బాధనవేని రాజారాం, జక్కు మోహన్, జుల దిలీప్, జక్కు జెలెందర్, కరోబార్ తిరుపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

ఔ తంగళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ పేరు



వినగానే తెగింపు, ధైర్యం, ఆత్మ విశ్వాసం, సాధికారత, పట్టుదల అన్నీ కలగలిసి ఏకకాలంలో గుర్తుకు వస్తాయని పేర్కొన్నారు. బ్యాంకుల జాతీయం, రాజాభరణాలు రద్దు, పంటల ఉత్పత్తి పెంచేందుకు, హరిత విప్లవం, పేదరిక నిర్మూలన గరీబీ హఠావో, దేశ రక్షణకు ఫోఖ్రాన్ అణు పరీక్షలు, 20 సూత్రాల అమలు, యుద్ధంలోనూ, అంతర్జాతీయ వేదికలపై పాకిస్తాన్ పీచమణిచిన రాజనీతిజ్ఞురాలు ఇందిరాగాంధీ అని వెల్లడించారు. ఎన్ని సంక్షోభాలు ఎదురైనా ప్రతిసారి కఠినమైన నిర్ణయాలు తీసుకుని పరిపాలనలో చెరగని ముద్ర వేసిన మహనాయకురాలు ఇందిరాగాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, పట్టణ అధ్యక్షులు నర్సింగం, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చుక్క శేఖర్, నాయకులు సుద్దాల శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, ఆరెపల్లి బాలు, బండి పర్శరాం, తక్కల రాములు, సట్యూరి నర్సయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

*వేములవాడ, ప్రభాతవార్త :*

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. కార్తీకమాసం పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి కోడెమొక్కుతో పాటు ఇతర ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణంలో సందడి నెలకొంది.



## తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలి

జైనథ్, ప్రభాతవార్త:
ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రతి నెలలో మూడో శనివారం పోషకుల సమావేశం నిర్వహించాలని, దీనిలో భాగంగానే శనివారం ఉన్నత



పాఠశాల జైనథ్‌లో పోషకుల సమావేశం ప్రధానోపాధ్యాయులు మద్ది లస్మన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధికారులు సెక్టోరియల్ అధికారి శ్రీ సుజాత్‌కాన్, అసిస్టెంట్ స్టాటిస్టికల్ కో ఆర్డినేటర్ సూరజ్‌రావు హాజరై తమ యొక్క సలహాలు తెలియజేశారు. తొలిమెట్టు అమలు ప్రాముఖ్యత తల్లిదండ్రుల పాత్ర, విద్యార్థుల హాజరు పై అవగాహన కల్పించారు. ఈ ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ రుద్రవేణి వెంకటి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్ది లస్మన్న, ఉపాధ్యాయులు, కాంప్లెక్స్, సీఆర్‌పీ సుభాష్ పాల్గొన్నారు.

## స్వచ్ఛతారన్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎంపీపీ

జైనథ్, ప్రభాతవార్త:
ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో స్వచ్ఛతారన్‌ను శనివారం ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్ ప్రారంభించారు. ఈ




ర్యాలీ జైనథ్ బస్టాండ్ నుంచి గ్రామ పంచాయతీ వరకు కొనసాగింది. ఈసందర్భంగా విద్యార్థులు స్వచ్ఛతారన్ నినాదాలు చేశారు. అనంతరం ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్ మాట్లాడారు. నేటి భావితరాలకు మనం వేసే ప్రతి అడుగు స్ఫూర్తిదాయకంగా నిలువాలన్నారు. అనంతరం ఎంపీపీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దుమాల దేవన్న, ఎంపీటీసీ సుదరన్న, ఎంపీడీఓ గజానన్, ఎంపీ వెంకటరాజు, గ్రామ కార్యదర్శి ముజీబ్‌ఖాన్, ఉపాధ్యాయులు, నాయకులు లక్ష్మన్న యాదవ్, గణేష్ యాదవ్, అంగన్‌వాడీ టీచర్లు పొచ్చక్క, ఆశ వర్కర్లు స్రవంతి, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా విద్యార్థి విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీగా చంద్రశేఖర్

నేరడిగొండ, ప్రభాతవార్త:
జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్‌జిల్లా విద్యార్థి విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీగా పండుగ చంద్రశేఖర్‌ను నియమించారు. ఈసందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్ర విద్యార్థి విభాగం ఇన్‌చార్జి సంపత్‌నాయక్, ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి నేమూరి శంకర్‌గౌడ్, జిల్లా ఇన్‌చార్జి సైదాల శ్రీనివాస్, పార్టీ ప్రధాన కార్యదర్శి ధారవత్ నరేందర్ నాయక్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకి అన్ని వేళలా అందుబాటులో ఉంటానని, అందరితో కలిసి నడుస్తానని తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమానికి జనసైనికులు షేక్ అహ్మద్, పెంట రాజు, జింక ఆనంద్, విక్రమ్, ఆడే దన్ను పాల్గొన్నారు.




## మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

బోథ్, ప్రభాతవార్త:
దేవాదాయ అటవీ, పర్యావరణ, న్యాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని శనివారం నిర్మల్‌లోని తన నివాసంలో బోథ్ ఎమ్మెల్యే



రాథోడ్ బాపురావు మర్యాదపూర్వకంగా కలిశారు. మారుమూల గిరిజన గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరు చేసినందుకు, అలాగే ఆదివాసీ గ్రామాలలో ఆలయాల నిర్మాణాల కోసం ప్రతిపదనలు పంపినందుకు మంత్రిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమంలో నక్కలవాడ, కొత్తపల్లి, పట్నాపూర్, ఇన్‌కర్‌పల్లి , కరత్వాడ, బాబెర, గురుదేవ్‌నగర్, చింతగూడ గ్రామస్తులు ఉన్నారు.

## హింసను ప్రేరేపిస్తూ దాడులు చేయడం టీఆర్‌ఎస్‌తోనే సాధ్యం

బోథ్, ప్రభాతవార్త:
నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిపై దాడికి దిగిన టీఆర్‌ఎస్ నాయకులను, కార్యకర్తలను కఠినంగా శిక్షించాలని బీజేపీ గిరిజన మోర్చా



రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ మండల కమిటీ సభ్యులతో కలిసి బోథ్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో ఎమ్మెల్సీ కవిత దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంట్లోని దేవుని పటాలను ధ్వంసం చేయడం వారి పిరికితనానికి, దుర్మార్గపు ప్రభుత్వానికి నిదర్శనమన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న బలరాం జాదవ్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:
తలమడుగు మండలంలోని భరంపూర్ గ్రామంలో కొలువైన వెంకటేశ్వరస్వామిని తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి



బలరాం జాదవ్ దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకుంఠదామడు ఏడుకొండలరాయుడు వడ్డికాసులవాడు, మన వెంకటేశ్వరుడు అని లక్షలాది మంది భక్తులతో నిత్యం పూజలందుకుంటాడని తెలిపారు.

## నోట్ బుక్స్, పెన్నుళ్లు అందజేత

ఆదిలాబాద్, ప్రభాతవార్త:
తలమడుగు మండలంలోని నందిగామ ప్రాథమిక పాఠశాలతో పాటు ఐదు గిరిజన గ్రామాల ప్రాథమిక పాఠశాలలోని 75 మంది విద్యార్థులకు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర స్పెషల్ అసిస్టెంట్ కాడే స్వామి రూ.10వేలు విలువ గల నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లను అందజేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదిలాబాద్‌జిల్లా మహారాష్ట్ర బ్యాంక్ అగ్రికల్చర్ ఫీల్డ్ సతీష్‌కుమార్ హాజరయ్యారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భగవాండ్లు, సర్పంచ్ సంజీవ్, నేతుల గంగన్న, పంచాయతీ సెక్రటరీ నారాయణస్వామి, ఉపాధ్యాయులు సంతోష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ వార్త

## ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:
ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా తలమడుగు మండల కేంద్రంలో శనివారం స్వచ్ఛతా రన్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులు పోస్టర్లు పట్టుకొని గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడమే మన బాధ్యత అని సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ



మరుగుదొడ్డిని, ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని జడ్పీటీసీ గణేష్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమాకాంత్ , ఎంపీటీసీ చంటి, సునీతారెడ్డి, ఉపాధ్యాయులు అంగన్‌వాడీ టీచర్లు మంజుల రమణ, పద్మ, ఆశ వర్కర్లు లక్ష్మి, సృజన విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బలరాం జాదవ్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:
తలమడుగు మండల కేంద్రంలో మూడు రోజుల క్రితం కాటిపెల్లి సంజీవరెడ్డి అనారోగ్యంతో మరణించారు. ఈవిషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం



ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారితో సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, పద్మాకర్‌రెడ్డి, ఆనంద్ స్వామి, సంతోష్ కిరణ్, ధనుంజయ్, సాయితేజలు ఉన్నారు.

## ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:
స్వతంత్ర సమరయోధురాలు వీరనారి ఝాన్సీలక్ష్మీబాయి జయంతిని పురస్కరించుకొని తలమడుగు మండల కేంద్రంలోని ఐకేపీ భవనం ఎదుట లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సునీతారెడ్డి, టీచర్ సుమలత, ఐకేపీ సీసీ ఆశమ్మ రామన్న, రాధిక, అంగన్‌వాడీ టీచర్లు రమణ, మంజుల, పద్మ, ఆశ వర్కర్లు లక్ష్మి, సృజన విద్యార్థులు ఉన్నారు.



## విజ్ఞానంతోనే సమాజ వికాసం

భైంసారూరల్,ప్రభాతవార్త :



మండలంలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు చెరుముఖి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. జడ్పిటిఎస్ఎస్ దేగాంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాధికారి సుభాష్ చేతుల మీదుగా ప్రశ్నపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి, మూఢనమ్మకాలను నిర్మూలించడానికి విజ్ఞాన శాస్త్రంపై అవగాహన పెంచుకోవడానికి, విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా మారడానికి ఈ టాలెంట్ టెస్ట్‌లు దోహదపడతాయని విజ్ఞానంతోనే సమాజ వికాసం సాధ్యమవుతుందని అన్నారు. ఈ నెలలో మండల స్థాయి, జిల్లాస్థాయిలో వచ్చే నెల రాష్ట్ర స్థాయంలో ఈ టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మారేవార్ వినోద్‌కుమార్, సైన్స్ ఉపాధ్యాయులు రాజ్‌కుమార్, వందన కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మునిపెల్లి గోదావరిలో గుర్తు తెలియని అస్థిపంజరం

లక్ష్మణచందా,ప్రభాతవార్త :



మండలంలోని మునిపెల్లి గోదావరిలో గుర్తు తెలియని ఆస్తిపంజరం శనివారం లభ్యమైంది. స్తానిక రైతు బొడ్డు అశోక్ కట్టెలకోసం గోదావరిలో సంచరిస్తుండగా ఈ అస్తిపంజరం కనిపించింది. దీంతో సర్పంచ్ కమల్ కోట పద్మ వెంకట్‌రెడ్డి ద్వారా ఎస్ఐ రాహుల్‌కు సమాచారం ఇప్పించారు. విషయం తెలుసుకున్న వెంటనే రాహుల్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని అస్థిపంజరాన్ని పరిశీలించారు. ప్రభుత్వ వైద్యుడు వేణుగోపాల్‌ను రప్పించి పంచనామ నిర్వహించారు. అస్తిపంజరంపై జీన్ ప్యాంట్, ఎర్ర రంగు గీతల షర్టు ఉంది. స్థానిక విడిసి సహకారంతో అంత్యక్రియలు పూర్తి చేశారు. ప్రాథమిక ఆధారాలతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాంపెల్లి రమేష్, పోలీస్ కానిస్టేబుల్ కిరణ్, విడిసి సభ్యులు గ్రామస్థులు ఉన్నారు.

## ఘనంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్వరక్ష డే

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పులి అశోక్ రెడ్డి అధ్యక్షతన శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వరక్షా డే నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా వైస్ ఎంపిపి రాయిశెట్టి లత, ఐసిడిఎస్ సిడిపిఓలు హజరై మాట్లాడుతూ.... ప్రస్తుత సమాజంలో బాలికలు ఆకర్షణకు గురై ప్రేమ మోజులో పడి నయవంచన గురై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, తల్లిదండ్రులు చెప్పిన మాటలు పెడచెవిన పెట్టి, ముక్కు తెలియని వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవడం జరుగుతుందని, బాలికలు తనకు తాము స్వీయ రక్షణలో ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శశికిర్ణమై, సఖి సెంటర్ నిర్వాహకులు వసంత, స్వధార్ హోమ్ నిర్వాహకులు లక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ విజయ, షీ టీం మెంబర్ ముల్కల కుమార్, ఉపాధ్యాయులు రవి కిరణ్, జైపాల్ రెడ్డి, సునీతతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ

భైంసారూరల్,ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని బాసరవెల్లి జాతీయ రహదారి దెగాం బ్రిడ్జివద్ద ఏఎస్ఐ మారుతి ఆధ్వర్యంలో శనివారం ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా అపరిచితులను ఎవరిని వాహనాలపై తీసుకురావద్దని అన్నారు. నిషేధిత పదార్థాలను కూడా వాహనదాల ద్వారా రవాణా చేయకూడదని అలా చేసినట్లుయితే చట్టరిత్య చర్యలు తప్పవని అన్నారు. కారులో ప్రయాణించే వారు సైతం మార్కు తప్పనిసరిఘా ధరించాలని లేని యెడల జరిమానా తప్పదన్నారు. అంతే కాకుండా పలువురు వాహనదారులకు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు హెచ్చరించి పంపించారు. సరైన పత్రాలు లేని వారికి ఫోటో ద్వారా జరిమానా విధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్య్కమంలో పోలీసు సిబనంది హెడ్ కానిస్టుబుల్ సాలార్, శ్రీధర్ రెడ్డి, అనిష్, సిబ్బంది పాల్గొన్నారు.

## శిశుమందిర్‌లో ఘనంగా ఝాన్సీ లక్ష్మిబాయి జయంతి

ముథోల్,ప్రభాతవార్త :



ముథోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో భారత వీరనారి ఝాన్సీ లక్ష్మిబాయి జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి లక్ష్మిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మిబాయి వేశాధరణలో ఉన్న చిన్నారులు పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు సారాథి రాజు, అకాడమిక్ ఇంచార్జి స్వప్న శర్మ, ఆచార్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## హరిపురం రైల్వే అండర్ బ్రిడ్జీ వద్ద గొయ్యిలో పడ్డ కారు

### - గ్రామస్థుల సాయంతో ప్రయాణికులకు తప్పిన ప్రమాదం

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని హరిపురం గ్రామం రైల్వే అండర్ బ్రిడ్జి పనులు కాంట్రాక్టర్ నాణ్యత లేకుండా నిర్మించడంతో సైడ్ వాల్ పూర్తిగా కూలిపోవడంతో నిర్మాణ పనులు నిలిపివేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి రోడ్డు పూర్తిగా ధ్వంసం అవడంతో రోడ్డు ప్రక్కన పెద్ద గొయ్యి పడడంతో ప్రయాణికులకు ప్రమాదకరంగా మారింది. ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ మధు యాదవ్ పలుమార్లు రైల్వే కాంట్రాక్టర్‌కు, అధికారులకు విన్నవించిన ఫలితం లేకపోవడంతో హైదరాబాద్ నుండి ఓదెల మల్లన్న గుడికి దర్శనానికి వస్తున్న భక్తుల కారు ఏపి 10 బిసి 2265 గల కారు రైల్వే గేట్ పడడంతో వేచి చూచి గేటు తీయకపోవడంతో హరిపురం గ్రామం నుండి వెళ్దామని హరిపురం రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలో ఇటీవల కురిసిన వర్షానికి గొయ్యి పడడంతో మూలమలుపు దగ్గర అదుపుతప్పి అందులో కారు పడిపోయింది. కార్లో ఉన్న భక్తులు అరవడంతో గ్రామంలో ఉన్న గ్రామస్థులు అక్కడికి చేరుకుని కారు డోర్ ఓపెన్ చేసి వారిని బయటకు దింపేశారు. గ్రామస్థుల సహయంతో బయటకు తీశారు. ఓదెల మల్లన్న స్వామి దయతో స్వల్ప గాయాలు తప్ప పెద్ద ప్రమాదం తప్పిందని, ఇప్పటికైనా కాంట్రాక్టర్ అండర్ బ్రిడ్జి వద్ద రోడ్డు వేయాలని గ్రామస్థులు ప్రయాణికులు కోరారు



# నిర్మల్ వార్త

## ఎస్‌బిఐ వారి సంధ్య శిబిరం కార్యక్రమం

బాసర ,ప్రభాతవార్త :



బాసర మండలంలోని దోడాపూర్‌లో శనివారం ఎస్‌బిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సంధ్య శిబిరం కార్యక్రమంలో బ్యాంకు ఖాతాదారులు, రైతులు, సమాఖ్య సభ్యుల మహిళలతో మాట్లాడారు. పొదుపు భీమా, రుణ సౌకర్యం, వ్యవసాయ అవసరాల రుణాలు, ప్రధానమంత్రి ముద్ర యోజన రుణాలు, పింఛను పథకాలతో పాటు అన్ని విషయాలపై అవగాహన కల్పించారు. దేశవ్యాప్తంగా బ్యాంకుల ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ సూర్యప్రకాష్, బ్రాంచ్ మేనేజర్ రాజశేఖర్, బాసర లాబ్ధి,దోడపూర్,టాక్లీ గ్రామ సర్పంచ్‌లు, లక్ష్మణ్‌రావు, అమృత్‌సిందే, హజ్రేకర్ దీప్, సాయినాథ్, తదితరు పాల్గొన్నారు.

## హంసవాహిని విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన

బాసర,ప్రభాతవార్త :



బాసర మండల కేంద్రంలోని హంసవాహిని పాఠశాల విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటన చెయ్యడం జరిగింది. ఇందులో వారు చెరువుని, పురాతన ఆలయాన్ని సందర్శించారు. చెరువులోని నీటిని కాలువల ద్వారా పంట పొలాలకు అందించే విధానం గురించి నేర్చుకోవడం జరిగింది. అదేవిధంగా పురాతన ఆలయాన్ని సందర్శించి అనాటి ఆలయ నిర్మాణం శైలిని గురించి ఉపాధ్యాయులు సంతోష్ విద్యార్థులకు వివరించారు. ఇలా క్షేత్రస్థాయిలో పర్యటించి నేర్చుకోవడంతో విద్యార్థులు పూర్తి అవగాహన పండుతారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యవంశీ స్వరూప తెలిపారు.

## ముగిసిన జాతీయ స్థాయి వర్క్‌షాప్

రామగిరి, ప్రభాత వార్త:

మండలంలోని మంతిని జేఎన్‌టియుహెచ్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి వర్క్ షాప్ శనివారం విజయవంతంగా ముగిసింది. వివరాలలోకి వెళితే.... రామగిరి మండలంలోని మంతిని జేఎన్‌టియుహెచ్ కళాశాలలోని ఈఈఈ విభాగ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న మట్ ల్యాబ్ జాతీయ స్థాయి వర్క్ షాప్ రెండో రోజు సాయంత్రం వరకు కొనసాగి విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో మొదటి రోజునే పాల్గొన్న హైదరాబాద్‌కు చెందిన కాఫ్రికాట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రోడక్ట్ మేనేజర్ జె. ప్రేమ్ కుమార్ విద్యార్థులకు మాట్ ల్యాబ్ సాఫ్ట్‌వేర్ పై సంబంధిత బేసిక్స్, రూబిక్ క్యూబ్, తదితర అంశాలపై విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. రెండో రోజున లైవ్ స్క్రిప్ట్ కంట్రోల్ సిస్టం, టూల్ బాక్స్, పిఐడి కంట్రోలర్, రోబోటిక్ మోడల్, ఫజిలాజిక్, న్యూరల్ నెట్ వర్క్ సవిరంగా తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఉపయోగాలు, దీనివల్ల కలిగే లాభాలు, అతి తక్కువ వ్యయంతో ఎక్కువగా లబ్ధి పొందడం లాంటి అంశాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి, ఈఈఈ విభాగ అధిపతి ఆర్. దుర్గారావు, సమన్వయకర్తలు వై. సంతోష్, సముద్రాల నవ్య, టీచింగ్, నాన్ టీచింగ్, 250 మంది విద్యార్థులు ఉన్నారు.

## నాయి బ్రాహ్మణుల పొట్టకొడుతున్న కార్పొరేట్ వ్యవస్థ

### ... పోతుల కళ్యాణ్

*కాగజ్‌నగర్,ప్రభాతవార్త :*

కటింగ్ షాఫ్ సెలూన్ వృత్తిలోనికి రిలియన్స్ సంస్థలు వచ్చి నాయి బ్రాహ్మణుల పొట్టకొట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని కాగజ్‌నగర్ పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి పోతుల కళ్యాణ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలు సెలూన్ వృతిలోకి వచ్చినట్లుయితే నాయి బ్రాహ్మణ కుటుంబాలు బ్రతకడానికి జీవనోపాధి లేక రోడ్డ పడే అవకాశాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి కాలం నుండి ఇప్పటి కాలం వరకు మా వృత్తిని కొనసాగిస్తూ కాపాడుకుంటూ వస్తున్నామని దేవస్థానంలో దివిటిలైన, శుభకార్యాలలకు, అశుభ కార్యాలకు, పెళ్లిళ్లకు, మైలపోలు, పుటిన వెంట్రుకలు అన్నింటికి



ముందే ఉంటున్నామని అన్నారు. కటింగ్‌షాప్ సెలూన్ వృత్తిలోకి రిలియన్స్ సంస్థ రాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకోవాలని అదే విధంగా మా కుల వృత్తి హక్కు కోసం ప్రత్యేక జీవోను తీసుకోవాలని లేని పక్ష్యంలో నాయి బ్రాహ్మణులందరూ ఒక్కటై ఉద్యమం చేస్తామని ఆయన అన్నారు.

## మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా డోకే నానయ్య ఏకగ్రీవ ఎన్నిక

*కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ మండలంలోని వంజిరి గ్రామంలో శనివారం ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు జిల్లా కోఆపరేటివ్ సొసైటి ఎన్నికల అధికారి మునీశ్వరి అధ్యక్షతన మత్స్య పారిశ్రామిమిక సహకార సంఘం కార్యవర్గ సమావేశాన్ని




సంఘం సభ్యులకు శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో 9 మంది కార్యవర్గ సభ్యులను సంఘ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా కోడె నానయ్య, ఉపాధ్యాక్షులుగా డోకె కిషన్ కార్యదర్శిగా డోకె రవీందర్, కోశాధికారిగా బామినే నగేష్, డైరెక్టర్లుగా బాపురావు, శంకర్, బామినె రమేష్, రవి, తిరుపతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మునిశ్వరి మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి పాటు పడాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సంఘ సభ్యులందరికి తెలియజేసి ఐక్యతతో సంఘం లావాదేవీలు కొనసాగించాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన క్యావర్గాన్ని గ్రామ సర్పంచ్ ముంజం రమేష్, మాజీ సంఘం అధ్యక్షుడు కొట్రంగి నాందేవ్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :*

ఆసిఫాబాద్ పట్టణంలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆశాఖ ఏఈ ఫిరోజ్‌ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని రాజం పేట్ ఏరియాలో అటవీశాఖ చెక్‌పోస్టు నుండి యూనియన్ బ్యాంక్ వరకు, అదే విధంగా గుండి రోడ్‌లో నూతన విద్యుత్‌లైన్ నిర్మాణంలో భాగంగా అంతరాయం ఉంటుందన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని దీనికి గాను విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## జర్నలిస్టుల సంక్షేమమే టీయూడబ్ల్యూజే లక్ష్యం

*ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :*

జర్నలిస్టుల సంక్షేమమే టీయూడబ్ల్యూజే(ఐజేయు) లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రకాష్‌రెడ్డి




తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక టీయూడబ్ల్యూజే కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టీయూడబ్ల్యూజే రాజీలేని పోరాటం చేస్తుందని గుర్తుచేశారు. అనంతరం ఆయనను స్థానిక టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు రహమాన్ సభ్యులతోకలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడిటేషన్ కమిటి మెంబర్ ప్రకాష్‌గౌడ్, టీయూడబ్ల్యూజే జిల్లా సంయూక్త కార్యదర్శి అబ్దుల్ హన్నన్, ఆర్గనైజింగ్ సెక్రటరి రమేష్, నాయకులు సురేష్‌చారి, సయ్యద్ సోజర్, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువుల్లో రాణించాలి

*జైనూర్,ప్రభాతవార్త :*

గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత చదువుల్లో రాణించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు అన్నారు. శనివారం మండల



కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమంలో ముఖ్య అథితిగా హాజరయ్యారు. ఈ సదర్భగా ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివితేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులు అధ్యాపకుల వేశాధారణలో తరగతులు చెప్పడంపై అభినందించారు. మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతుతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరు అయిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను కళాశాల అధ్యాపక బృందం తరపున శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నార

## తెలంగాణ రాష్ట్రస్థాయి బాల కళాఉత్సవం పోటీల కరపత్రాల విడుదల

*మందమర్రి టౌన్, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర భాష మరియు సాంస్కృతిక శాఖ సౌజన్యంతో టాలెంట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నవంబర్ 30 బుధవారం రోజున బెల్లంపల్లి సింగరేణి కళావేధికలో బాల కళాఉత్సవ్ 2022 బెల్లంపల్లి కళా ఉత్సవాలు 2022 కరపత్రాలను బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వారి కార్యాలయంలో కార్యక్రమ కరపత్రాలను విడుదల చేశారు. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ... ఈ కార్యక్రమాలను పాఠశాల యజమాన్యాలు, విద్యార్థులు విజయవంతం చేయాలని, విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఏర్పాటుచేసిన ఈ పోటీలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కోరారు. టాలెంట్ డాన్స్ అకాడమీ సంస్థ వ్యవస్థాపకులు గ్రాండ్ మాస్టర్ జూపాక గోపి, ప్రోగ్రాం నిర్వాహకులు డాన్స్ మాస్టర్ సునార్కర్ రాంబాబు మాట్లాడుతూ... చిన్నపిల్లలకు పోటీలు నిర్వహిస్తున్నామని, విభాగాలు ఉంటాయని తెలిపారు. 30వ తేదీన ఉదయం 10 గంటలకు బెల్లంపల్లి సింగరేణి కళా వేదికలో పోటీలు ప్రారంభం జరుగుతుందని, రాత్రి 7 గంటలకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని, వివరాలకై 9908967976 కి సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి. గోమాస శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నూనెటి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రెవెల్లి విజయ్ యూత్ ప్రధాన కార్యదర్శి శ్యాం సీనియర్ నాయకులు భీమ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

## ఇందిరాగాంధీ జయంతి సందర్బంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సదస్సు

### - కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహణ

*బెల్లంపల్లి, ప్రభాతవార్త :*

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఇందిరాగాంధీ జయంతి సందర్బంగా సదస్సు నిర్వహించారు. కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగం




అధ్యాపకులు కె.సమ్మక్క ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ప్రిన్సిపల్ ఎం.గోపాల్ తెలిపారు. ఈ సందర్బంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ... దేశ ప్రధానిగా ఇందిరాగాంధీ అందించిన సేవలను కొనియాడారు. పరిపాలనాపరంగా ఆమె తీసుకున్న ప్రతిష్ఠాత్మక నిర్ణయాల గురించి వివరించారు. దేశ తొలి మహిళా ప్రధానిగా తాను తీసుకున్న డేరింగ్ నిర్ణయాల గురించి ఈ సందర్బంగా ప్రస్తావించారు. కఠిన పరిస్థితుల్లో సైతం ఆమె అవలంభించిన రాజనీతిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం.గోపాల్, కార్యక్రమ నిర్వహణ కర్త, పొలిటికల్ సైన్స్ విభాగం అద్యాపకులు కె.సమ్మక్క ఇతర అధ్యాపకులు గజెల్లి మోహన్, డా॥ ఎన్. ఏకాంబరం, ఎంఏ.రేష్మ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంట మార్పిడి విధానాన్ని అవలంభించాలి

*గార్ల, నవంబర్19 ప్రభాతవార్త:*

ప్రతియేటా ఒకేపంటను సాగుచేయకుండా పంటల మార్పిడి ద్వారా నేల నుండి వ్యాప్తి చెందే ఎండతెగులు, వేరుతెగులు, కాండంకుళ్ళును కొతమేరకు అరికట్టవచ్చని రైతులు పంటల మార్పిడి విధానాన్ని అవలంభించి తెగులు నివారించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు సూచించారు. శనివారం మండల పరిధి మూడుతండా గ్రామంలో వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో క్షేత్రస్థాయిలో మిర్చి, వరి పంటల క్షేత్రప్రదర్శన నిర్వహించి పచ్చరొట్ట ఎరువుల వాడకం, నేరుగా విత్తేవరిసాగు, పాస్ఫోబ్యాక్టీరియా వినియోగించి రైతులకు సూచనలు చేస్తు అవగాహన కల్పించారు. తెగులు నివారణకు వేసవిలో లోతుదుక్కులు దున్ని పచ్చరొట్ట విత్తనాలు సాగుచేసుకోవాలని, పూతసమయంలో దుక్కిలో 150కిలోల సూపర్‌పాస్పెట్ భూమిలో వేసకోవాలని, ఆఖరిదుక్కిలో 20కెజీల జింకు సల్ఫేట్, 200కెజీల వేపపిండి, 2కెజీల పాస్ఫోబ్యాక్టీరియా తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. చేనుచుట్టు 3వరుసలో జొన్నపంటను విత్తుకోవడంతో రసంపీల్చే పురుగులు పేనుబంక, సూచించారు.

# భైంసా హాస్పిటల్‌కు కొత్త బిల్డింగ్ మంజూరు చేయండి

### -మంత్రి హరీష్‌రావుకు విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



భైంసా గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్‌కు కొత్త బిల్డింగ్ మంజూరు చేయాలని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు కోరారు. శనివారం హైదరాబాద్‌లో వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావును ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి కలిసి వినతిపత్రం ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న వంద పడకల ఆసుపత్రికి మరో 50 పడకలను పెంచాలన్నారు. రోగులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు మంత్రి హరీష్‌రావు సానుకూలంగా స్పందించి కొత్త బిల్డింగ్‌కు అవసరమైన అంఛనాలు రూపొందించాలని ఆఫీసర్లను ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# బహిరంగ సభను సక్సెస్ చేయండి

### - బిజెపి పెద్దపల్లి ఇంచార్జి రావుల రాంనాథ్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



ఈనెల 28న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ప్రజా సంగ్రామ పాదయాత్రలో భాగంగా భైంసాలో ఏర్పాటుచేసే భారీ బహిరంగ సభను సక్సెస్ చేయాలని పెద్దపల్లి ఇంచార్జి రావుల రాంనాథ్ కోరారు. శనివారం స్థానిక కాటన్ మార్కెట్‌లో స్థలాన్ని పరిశీలించారు. సభకు ఇక్కడ అనుకూలంగా ఉందని నిర్ణయించారు. ముదోల్ సెగ్మెంట్‌తో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి బిజెపి శ్రేణులు, ప్రజలు పెద్దసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఇందులో సంగ్రామ యాత్ర రూట్ ఇంచార్జి బాబు మోహన్, నిర్మల్ మాజీ మున్సిపల్ చైర్మెన్ అప్పాల గణేష్ చక్రవర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, జిల్లా ఉపాధ్యక్షులు తాలోడ్ శ్రీనివాస్, లీడర్లు దిలీప్, రావుల పోశెట్టి, గాలి రవి, డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి, బాలాజీ సూత్రవే తదితరులు ఉన్నారు.

# ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా షబ్బీర్ పాషా నియామకం

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



ఇంధిరాగాంధీ జయంతి సందర్భంగా ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొనికెని దయానంద్ ఖానాపూర్ పట్టణానికి చెందిన పార్టీ నాయకులు షబ్బీర్ పాషాని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా శనివారం రోజు నియమించామని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యంలు మాట్లాడుతూ ఖానాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు. మంచి నాయకత్వ లక్షణాలు ఉండి ఉన్నత విద్యావంతుడైన షబ్బీర్ పాషాను మండలంలో పార్టీ ప్రతిష్టతకు పనిచేయడానికి నియమించామన్నారు. నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు షబ్బీర్ పాషా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దొనికెని దయానంద్, ఖానాపూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు, కౌన్సిలర్ కిశోర్ నాయక్, షబ్బీర్ పాషా, కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షులు నిమ్మల రమేష్, పార్టీ నాయకులు కడార్ల గంగనర్సయ్య, జంగిలి శంకర్, ఎంపిటిసి సుర్జపూర్ , నేత శ్యామ్, తోట సత్యం, మైనార్టీ నాయకులు సలీంఖాన్, షౌకత్ పాషా, యూనుస్, మ్యాదరి రాజేశ్వర్, షారూఖ్, జహీర్‌బాయ్, లక్ష్మిరాజం, భీమరాజు, రాజన్న, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపులపై దాడులను సహించం

### - లేదంటే ప్రతిఘటనలు ఎదుర్కొంటారు...

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



తమ కులస్థులను ఎదుగుదలని చూసి ఓర్వలేక రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కాలనే లక్ష్యంతో దాడులకు పాల్పడితే సహించేది లేదని, లేదంటే ప్రతిఘటనలు ఎదుర్కొనకతప్పదని ఆ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టె హన్మాండ్లు మండిపడ్డారు. శనివారం భైంసాలోని కిసాన్‌గల్లీ మున్నూరుకాపు సంఘంలో మీడియా సమావేశం నిర్వహించారు. నిజామాబాద్ ఎంపీ అరవింద్ ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండించారు. టీఆర్ఎస్ శ్రేణులు చేసిన దాడి హేయమైన పిరికి పంద చర్యగా అభివర్ణించారు. ఆయన సవాళ్లకు ఆరోపణలకు సమాధానం ఇవ్వలేకే దాడులకు తెగబడ్డారని విమర్శించారు. దాడికి పాల్పడిన వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనియెడల కుల సంఘం ఆధ్వర్యంలో ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఇందులో సంఘం లీడర్లు రోళ్ల రమేష్, గాలి రవి, పెండప్ కాశీనాథ్, కుంట కాశీనాథ్, తూమొల్ల దత్తు, సాయినాథ్, మల్లేశ్వర్, తదితరులు ఉన్నారు.

# మంచిర్యాల వార్త

# లో వొల్టేజీతో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్‌నగర్ కాలనీలో గత ఎనిమిది నెలల నుంచి విద్యుత్ లో వోల్టెజీ సమస్యతో టీవీలు, ఫ్రిజ్‌లు కాలిపోతున్నాయని అధికారులకు ఎన్నిసార్లు తెలియజేసిన స్పందన లేకపోవడంతో విద్యుత్ కార్యాలయం ముందు కాలనీవాసులు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఈకి ఎన్నిసార్లు చెప్పినా వాళ్లు సహకరించలేదని వాపోయారు. కరెంటు పోయినా కరెంటు మళ్లీ రావడానికి 2 నుంచి 3 గంటల వరకు ఎదురు చూసినా పట్టించుకునే నాథుడే లేకుండాపోయారని, కాలనీలో కరెంటు సమస్య గత 8 నెలల నుంచి ఇదేవిధంగా ఉందని, కరెంటు 240 వోల్టేజ్ బందులు 100 వోల్టేజ్ వల్ల మోటార్లు కాలిపోయాయని అన్నారు. ఇంట్లోని వస్తువులన్నీ కాలిపోయాయని, పొలాలకు నీళ్లు పెట్టక పొలాలన్నీ ఎండిపోయాయని వాళ్లు తీవ్ర ఇబ్బందులపాలవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్‌నగర్ కాలనీ కౌన్సిలర్ నాయిని సంతోష్, ఖానాపూర్ విడిసి చైర్మెన్ సతీష్ రావుదేశ్ పాండే, ఎల్.కిషన్ మాజీ సర్పంఛ్ మైలారపు గంగన్న, మాదాసు రాజేశ్వర్ కాలేరీ రమేష్, పంబాల భీమేష్, చిలుకూరి ఇస్తారి, మైలారం శ్రీనివాస్, ప్రమోద్, మురళీ, పరిమి శ్రీనివాస్, అగుట్ల శ్యామ్, వినోద్, ప్రమోద్, సల్ల శశి, రాచకొండ సాగర్, ప్రశాంత్, సంతోష్, ప్రణీత్, లోకేష్, ఉదయ్, భీంరాజ్, సురేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఐడీ కార్డుల పంపిణీ

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని కస్తూర్భాగాంధీ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులకు గ్రామ సర్పంచ్ జంగం వీరేష్ కుమార్, ఉప సర్పంచ్ సామ రాజేశ్వర్‌రెడ్డిల ఆర్థిక సౌజన్యంతో ఐడి కార్డులను పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల కోరిక మేరకు ఉప సర్పంచ్‌తో కలిసి సొంత ఖర్చులతో సుమారు 380 మంది విద్యార్థులకు ఐడీ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ప్రత్యేక అధకారిణి అపర్ణ, వార్డు సభ్యుడు ఇసాక్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషిచేయాలి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



భారతీయ జనతాపార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు తోకల అనిల్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలలో పోలింగ్ బూత్‌ల వారీగా కమిటీలను పటిష్టం చేసి, ఓటరు లిస్టు పరిశీలించాలని, నూతన ఓటర్లను చేర్పించి పార్టీ బలోపేతం చేయాలని కోరారు. పెద్దపల్లి ఇంచార్జి రావుల రాంనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని, పార్లమెంట్ సభ్యులు అని గౌరవం లేకుండా ముఖ్యమంత్రి కూతురు కవిత నిజామాబాద్ చౌరస్తాలో చెప్పుతో కొడతా, చంపుతా అని బెదిరించిన ఇప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఎంపి అరవింద్‌ను రాజకీయంగా ఎదుర్కొనలేక ఆయన లేని సమయంలో ఇంట్లోకి గుండాలను పంపించి విధ్వంసం సృష్టించినా పోలీసులు పక్కనే ఉండి చోద్యం చూశారే తప్పా ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మ రాజు, దళితమోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, మండల ప్రధాన కార్యదర్శి రవికుమార్‌గౌడ్, నరేష్, బిజెవైఎం మండల అధ్యక్షులు సాయి, ఉపాధ్యక్షులు సుమాన్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు రాథోడ్, మడల ఉపాధ్యక్షుడు కొప్పుల సాయెంధర్, సుమణ్, వివేక్ పాల్గొన్నారు.

# బాసర ప్రభుత్వ పాఠశాలలో పీటిప సమావేశం

*బాసర,ప్రభాతవార్త :*

బాసరలోని ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్ టీచర్ అసోసియేషన్ (పీటిఏ) సమావేశాన్ని ప్రధానోపాధ్యాయులు నిర్వహించారు. కలెక్టర్, విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు పోషకుల సమావేశం ప్రతీనెలలో రెండవ శనివారం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సమ్మెటివ్ అసెస్మెంట్ ప్రగతి, విద్యార్థుల హాజరు పెంచుట, మధ్యాహ్న భోజనం పనితీరు,గణిత సంబంధిత కృత్యాలు, విద్యార్థుల క్రమశిక్షణ, హోమ్‌వర్క్,



పోషకుల బాధ్యత, తదితర అంశాలపై చర్చించారు. పోషకులకు ముందస్తు సమాచారం లేకపోవడంతో అధిక సంఖ్యలో పోషకులు హాజరు కాలేదు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్ జోషి, ఉపాధ్యాయులు, పోషకులు, తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి స్థాయిలో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్**



**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో పూర్తి స్థాయి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయడానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులకు అదేశించారు. శనివారం సమీకృత కార్యాలయంలో మాస్టర్ ప్లాన్ రుపకల్పనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2003 సంవత్సరంలో ఆమోదించబడిన మాస్టర్ ప్లాన్ భవిష్యత్ అవసరాలను దృష్టి ఉంచుకుని సవరించడం జరుగుతుందని తెలిపారు. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా మున్సిపల్ పరిధిలోని రహదారులు కనెక్టింగ్ రోడ్డు, చెరువులు, ప్రభుత్వం స్థలాలు, పరిశ్రమలు తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని వీటికి సంబందించి పూర్తి జాబిత మాస్టర్ ప్లాన్‌లో చేర్చడం జరుగుతుందని పేర్కొన్నారు. వీలిన గ్రామాలతో కూడిన ప్లాన్ రుపొందించడం జరుగుతుందని సంబంధిత ప్రభుత్వ విభాగాల అధికారులు సంబందించి పూర్తి సమాచారం అందించాలని కోరారు. మాస్టర్ ప్లాన్‌లో ఉన్న ఇండస్ట్రియల్ ల్యాండ్స్ కొత్తగా వచ్చే మాస్టర్ ప్లాన్‌లో మార్చే అవకాశం ఉందన్నారు. అన్ని శాఖాల సమాచారం శాఖల సమాచారం మాస్టర్ ప్లాన్ లో పొందుపరచిన అనంతరం డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఇంచార్జి డిఆర్‌డివో శ్రీనివాస్‌రావు, ఇరిగేషన్ ఈఈ అమరేందర్‌రెడ్డి, అర్‌అండ్‌బి ఈఈ కిషన్‌రావు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, టిపిఎస్ అన్సారి ఎమ్మార్వో విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలను పునఃపరిశీలించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్**




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** గ్రామాలలో నిర్మించిన మరుగుదొడ్ల నిర్మాణాలను పునఃపరిశీలించి, అవసరమైన చోట మరమ్మత్తులు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులకు సూచించారు. శనివారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా జిల్లా సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో మరుగుదొడ్ల వినియోగం నిరంతరం జరగాలని, గ్రామాల్లోన్ని కొన్ని ప్రాంతాల్లో మరుగుదొడ్ల నిర్మాణం సరిగా లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అవసరమైన చోట్ల మరుగుదొడ్ల మరమ్మత్తు పనులు, విస్తరణ పనులు చేపట్టాలని అధికారులకు ఆయన సూచించారు. అనంతరం మరుగుదొడ్ల వినియోగానికి సంబంధించిన ప్రతిజ్ఞ చేయించి, ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలలో మూత్రశాలలు ప్రారంభించిన అదనపు కలెక్టర్





**చిగురుమామిడి, ప్రభాతవార్త:** వరల్డ్ టాయిలెట్ డే ను పురస్కరించుకొని చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని హామ్లెట్ విలేజ్ బొల్లోనిపల్లి ప్రాథమిక పాఠశాలలో 2019-20 పల్లె ప్రగతి నిధులు మూడు లక్షల రూపాయలతో ఇటీవల నిర్మాణమైన మూత్రశాలలు, మరుగుదొడ్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ శనివారం రోజున స్కూల్ విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వీరు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో తప్పకుండా మరుగుదొడ్డి నిర్మాణం చేసుకోవాలని, ఇదివరకే నిర్మించకున్న ఇంకుడు గుంత నిండితే మరొక ఇంకుడు గుంత నిర్మించుకోవాలని, మల, మూత్ర విసర్జణ అనంతరం విద్యార్థులు సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని, పాఠశాలలో ప్రస్తుతం ఉన్న 13మంది విద్యార్థుల సంఖ్యను 30మంది విద్యార్థులుగా పెంచుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ప్రియాంక కర్ణణ్, ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, ఐఆర్‌డీఏ పీడి శ్రీలత, జిల్లా పంచాయితీ అధికారి వీరబుచ్చయ్య, ఎంపిడీఓ ఎం నర్సయ్య, సర్పంచ్ సన్నీల్ల వెంకటేష్, ఉపసర్పంచ్ అన్నాడి మల్లిఖార్జున్‌రెడ్డి, సర్పంచ్‌లు సుద్దాల ప్రవీన్, బోయిని శ్రీనివాస్, వార్డు సభ్యులు, ఎస్ఎంసీ చైర్మన్లు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఓసిపి 5లో పనులను అడ్డుకున్న ప్రజలు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఓసిపి 5 ప్రజాభిప్రాయ సేకరణలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని 12వ డివిజన్ కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్ డివిజన్ ప్రజలతో కలిసి శనివారం ప్రాజెక్ట్ వద్ద పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు నిరసన తెలిపారు. బ్లాస్టింగ్ పనులను అడ్డుకోవడంతో అధికారులు ఎంత నచ్చ జెప్పినా కూడా వారు వినలేదు. ప్రాజెక్ట్ అధికారి రావాలని ఈ సందర్భంగా వారు పట్టుబట్టారు. బ్లాస్టింగ్ పనులను అడ్డుకోవడంతో హుటాహుటిన సింగరేణి అధికారులు, గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు అక్కడికి చేరుకొని వారికి నచ్చ జెప్పే ప్రయత్నం చేసిన వారు ఆందోళన విరమించలేదు. దీంతో ప్రాజెక్ట్ అధికారి అక్కడికి చేరుకొని న్యాయమైన డిమాండ్లను తెలియజేయాలని అడుగగా కార్పొరేటర్ ఆయనకు వివరించారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో పసుల బాపు, చీకట్ల లక్ష్మయ్య, యాసిన్, లక్ష్మయ్య, గుమ్మడి లచ్చయ్య, కోట రాజయ్య, బుర్రి వెంకన్న, సండవేన కుమార్, గడ్డం రాజు, అనవేన మహేందర్, విజయ్, గుండేవేన శ్రీనివాస్, కుంచం శ్రీకాంత్, సిటి వెంకటేష్, మద్దెల లక్ష్మణ్ తదితరులున్నారు.

## పోడు భూముల వివరాలను పారదర్శకంగా చేపట్టాలి

**- కలెక్టర్ రాహుల్‌రాజ్**



**ఆసిఫాబాద్,ప్రభాతవార్త :** పోడు భూముల వివరాలను పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ పేర్కొన్నారు. శనివారం ఆసిఫాబాద్ మండలం మోవాడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని సిరియాన్, మోవాడ్, లింబుగూడలో నిర్వహించిన ఆర్‌ఓఎఫ్‌ఆర్ గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్‌ఓఎఫ్‌ఆర్ చట్టం 2005 ప్రకారం పోడు వ్యవసాయం చేసుకుంటున్న అర్హులైన గిరిజనులకు పట్టాలు అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన పోడు భూముల సర్వే ప్రక్రియ ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఆర్‌ఓఎఫ్‌ఆర్ చట్టం ప్రకారం 2005 కంటే ముందు నుండి సాగులో ఉన్నట్లు ఆధారాలు సమర్పించాలని దరఖాస్తు దారులకు సూచించారు. వచ్చిన ప్రతీ దరఖాస్తును గ్రామసభలో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెడ్మ కౌసల్య, కార్యదర్శి స్వేతారాణి, ఎఫ్ఎస్ఓ సురేష్, ఆర్‌ఓఎఫ్‌ఆర్ కమిటి సభ్యులు, దరఖాస్తు దారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అత్యంత ప్రతిభ కనబరిచి విజయ బాహుట ఎగురవేసిన సింగరేణి జట్లు



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** నవంబర్ 14 నుంచి 18 వరకు రాజస్థాన్, దరిబా మెటల్ మైన్స్‌లో జరిగిన ఆల్ ఇండియా స్థాయి మైన్స్ రెస్క్యూ పోటీలలో అన్ని విభాగాలలో అత్యంత ప్రతిభ కనబరిచి సింగరేణి జట్లు విజయ బాహుట ఎగురవేశాయి. హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించి ఈ పోటీలలో సింగరేణి ఏ టీమ్ ఓవరాల్‌ఛాంపియన్ షిప్ సాధించింది. 5వ స్థానంలో బి టీమ్, రెస్క్యూ, రికవరీలో మొదటి స్థానం, ఫస్టయిడ్‌లో సింగరేణి ఏ టీమ్ మొదటి స్థానం, డ్రిల్ అండ్ పరేడ్‌లో సింగరేణి బి టీమ్ మూడ స్థానం సాధించాయి. బెస్ట్ రెస్క్యూ మెంబర్‌గా సింగరేణి ఏ టీమ్ సభ్యుడు మురళీ క్రిష్ణ ఎంపికయ్యాడు. అలాగే సింగరేణి సంస్థ అందిస్తున్న రెస్క్యూ సేవలకు గాను మోస్ట్ కమాండబుల్ అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ రెస్క్యూ సభ్యులను అభినందించారు.

## ఇటుకపట్టి యాజయాన్యాలు కార్మిక చట్టాలను పాటించాలి

**- పెద్దపెల్లి డిసిపి రూపేష్**

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** ఇటుకబట్టి యాజయాన్యాలు కార్మిక చట్టాలను తప్పనిసరిగా చేయాలని వాటికి అనుగుణంగా వ్యాపారాలు సాగించాలని పెద్దపెల్లి డిసిపి రూపేష్ అన్నారు. శనివారం స్థానిక పోటీస్ స్టేషన్ ఆవరణలో ఇటికబట్టి వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించారు. అనంతరం డిసిపి మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను తెచ్చినప్పుడు కార్మికులు, వారి పిల్లల వివరాలు స్థానిక పోలీస్ స్టేషన్లో అందజేయాలన్నారు. బట్టిలో ఎలాంటి సంఘటన జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని సూచించారు. పిల్లలతో పనిచేయించరాదని, పిల్లలకు భట్టి ఆవరణలో షెడ్డు ఏర్పాటు చేసి చదువు నేర్పించాలన్నారు. అనంతరం స్థానిక అంబేడ్కర్ చౌరస్తావద్ద వాహనాల తనిఖీని నిర్వహించి పలు వాహనాలకు నిర్మాణాలు విధించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ సారంగపాణి, సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సైలు ఉపేందర్‌రావు, వినిత, అశోక్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

